జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 26 మే 2026 | సంపుటి : 01 | సంచిక :152 | పేజీలు : 12 | వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528


## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది



- ద్రవ్యోల్బణ మనిషి మోదీ: రాహుల్ ఫైర్
- ఇంధన ధరల పెంపుపై మండిపడిన కాంగ్రెస్
- ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోందన్న రాహుల్
- ఎక్స్‌లో పోస్ట్‌లు చేసిన కాంగ్రెస్ నాయకులు

## నీట్ గుణపాఠాలు నేర్చుకోవడం లేదు



- నీట్ పేపర్ లీక్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- కేంద్రం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ
- 2024 మార్గదర్శకాల అమలుపై అఫిడవిట్ ఇవ్వాలని ఆదేశం
- మళ్లీ పరీక్ష నిర్వహణపై పిటిషనర్ల డిమాండ్



## పద్మ పురస్కారాల ప్రదానం

- ధర్మేంద్ర తరఫున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని
- క్రీడల విభాగంలో పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్న భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్
- దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్



## మరోసారి భారీగా పెరిగిన ధరలు

- విజయవాడలో లీటర్ పెట్రోల్ రూ.117.19, డీజిల్ రూ.104.88
- రాష్ట్రంలో పెట్రో భారం - మరోసారి పెరిగిన ధరలు
- పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున పెంపు
- రెండు వారాల వ్యవధిలో నాలుగోసారి పెంపు

**అమరావతి**

దేశవ్యాప్తంగా చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. ప్రధాన ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వినియోగదారులపై నాలుగోసారి ధర పెంపు నిర్ణయాన్ని అమల్లోకి తీసుకొచ్చాయి. పది రోజుల వ్యవధిలోనే లీటరు పెట్రోలుపై 8 రూపాయల 2 పైసలు, డీజిల్ పై 7 - మిగతా3లో

## పరిశ్రమల రంగం మరింత బలోపేతం



- కుప్పం, మంగళగిరి, పిఠాపురంలో స్మార్ట్ విలేజ్ సెంటర్ కేంద్రాలు
- 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు
- ఈ ఏడాది 5 లక్షల ద్వారా మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్లుగా మారుస్తాం
- చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా ఎంఎస్ఎంఈలు మార్చేస్తాయి
- దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదే
- విజయవాడ 'ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్-2026'లో సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని అన్నారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎంఎస్ఎంఈ పాలసీతోపాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చామని సీఎం వెల్లడించారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదిక పైకి వచ్చాయన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద - మిగతా3లో



## రైతులకు తమిళనాడు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..

- సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు రద్దు
- ఈ పథకం వర్తించని ధనిక రైతులకు కూడా రూ.5,000 సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం
- ది కూడా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికే..

## గోదావరి పుష్కరాలు కాలుష్యరహితం

- గోదావరిలో కలిసే కాలుష్య జలాలపై సమగ్ర ఆడిట్
- పడవలో ప్రయాణించి పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి..?
- భవిష్యత్తులో చేయబోయే పనుల మీద స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేయండి'



**రాజమహేంద్రవరం**

గోదావరి పుష్కరాలు ఈసారి కాలుష్యత రహితంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న పనులను సోమవారం ఆయన పరిశీలించారు. రాజమహేంద్రవరం పుష్కరాల ఘాట్ నుంచి కోటిలింగాలు ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి జలాల కాలుష్యకారక ప్రాంతాలని పరిశీలించారు. 'గోదావరి నదిలోకి కలిసే కాలుష్యకారక వ్యర్థాలు, జలాలు, వాటి నిర్వహణపై పూర్తిస్థాయి ఆడిట్ చేపట్టి నివేదిక - మిగతా3లో



## విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యం

- నీట్ పరీక్షపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ..!
- అభ్యర్థుల సౌకర్యార్థం సురక్షితమైన తాగునీరు, కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి
- పరీక్ష నిర్వహించే రోజున అంటే జూన్ 21న అభ్యర్థుల కోసం తగిన రవాణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా..

## రాష్ట్రంలో విభిన్న వాతావరణం

- ఓ వైపు భానుడి భగభగలు
- మరో వైపు ఆకస్మిక వానలు
- ఎల్ నినో ప్రభావం కారణంగా వాతావరణ సరళిలో మార్పులు
- భారీ వర్షాలు , ఈదురు గాలుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది
- సతమతమవుతున్న ప్రజలు



**అమరావతి**

ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రమంతటా భానుడి ప్రతాపానికి ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద చెట్లు నేలకూలాయి. ఈ కుండపోత వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అల్లూరి జిల్లాలో భారీ వర్షాపాతం నమోదైంది. పాడేరు, హుకుంపేట, డుంబ్రిగూడ మండలాల్లో వీచిన తీవ్రమైన ఈదురుగాలులతో ఒక్కసారిగా బీభత్సం సృష్టించింది. వర్షం తీవ్రత కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ నీటితో నిండిపోయాయి. - మిగతా3లో



## యూపీ అసెంబ్లీ, సెక్రటేరియట్‌పై దాడికి ఉగ్రవాదుల కుట్ర

- 'ఎర్రకోట' పేలుడు కేసు దర్యాప్తులో షాకింగ్ నిజాలు
- లఖ్‌నవూలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదుల స్కెచ్
- రెక్కీ నిర్వహించిన ముష్కర డాక్టర్ల ముఠా
- ఎన్ఐఏ దర్యాప్తులో వెలుగు చూసిన నిజాలు

# యూపీ అసెంబ్లీ, సెక్రటేరియట్‌పై దాడికి ఉగ్రవాదుల కుట్ర



దిల్లీలోని ఎర్రకోట బాంబు పేలుడు కేసుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేసిన దర్యాప్తులో భయంకరమైన ఉగ్రకుట్ర వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీతో పాటు, జనాలు ఎక్కువగా తిరిగే పలు ప్రముఖ ప్రాంతాల్లో వరుస ఉగ్రదాడులు జరపడానికి నిందితులు ప్లాన్ చేసినట్లు అధికారిక వర్గాలు సోమవారం తెలిపాయి. "ఈ ఉగ్రకుట్రలో భాగంగానే ఎర్రకోట పేలుడు నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహీన్ సయీద్‌లు హరియాణాలోని ఫరీదాబాద్ నుంచి లఖ్‌నవూకు వెళ్లారు. ముందే వేసుకున్న ప్లాన్ ప్రకారం 2025 ఆగస్టు 25 నుంచి 30 మధ్య వీరు లఖ్‌నవూలో రెక్కీ నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని కీలక భవనాలపై దాడులకు ప్లాన్ చేశారు. అందులో భాగంగా యూపీ అసెంబ్లీ, బాపు భవన్ (సివిల్ సెక్రటేరియట్)తో పాటు జనాలు భారీగా వచ్చే ఇమాంబరా, లాల్‌బాగ్, అమీనాబాద్ ప్రాంతాలపై ముజమ్మిల్ రెక్కీ నిర్వహించాడు. ఈ ప్రాంతాలు తమ ఉగ్రదాడులకు సరిగ్గా సరిపోతాయని నిందితులు భావించారు. ఈ భవన సముదాయాల సమీపంలో పేలుడు పదార్థాలతో నింపిన కారును పేల్చాలని వారు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు" అని ఓ ఎన్ఐఏ అధికారి తెలిపారు.

**మదర్ ఆఫ్ సైతాన్**

ఎన్ఐఏ దర్యాప్తులో మరో కీలక విషయం కూడా బయటపడింది. లఖ్‌నవూలో 'ట్రైఅసిటోన్ ట్రైపెరాక్సైడ్' (టీఏటీపీ) తయారీకి అవసరమైన రెండు రసాయనాలు (ప్రికర్సర్ కెమికల్స్) దొరికే షాపుల కోసం ముజమ్మిల్ తన ఫోన్‌లో వెతికాడు. 'మదర్ ఆఫ్ సైతాన్' అని పిలిచేఈ టీఏటీపీ రసాయనం అత్యంత ప్రమాదకరమైనది. 2025 నవంబర్ 10వ తేదీన దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో కూడా ఇదే రసాయనాన్ని ఉపయోగించారు. ముజమ్మిల్ ఆదేశాల మేరకు షాహీన్ ఆ రసాయన దుకాణాల పేర్లను తన సొంత చేతిరాతతో ఒక కాగితంపై రాసుకుంది. ఆ తర్వాత దీనిని ఆమె తన ఫోన్‌లో ఫొటో తీసుకుంది. ఆ లిస్టును ఎన్?ఐఏ అధికారులు ఆమె ఫోన్ నుంచే స్వాధీనం చేసుకున్నారు.

**బంధువుల ఇంట్లో ఉగ్రవాదుల బస**

లఖ్‌నవూకు రెక్కీ కోసం వచ్చిన ఆ ఇద్దరు ఉగ్రవాదులు లాల్‌బాగ్‌లోని ఖండారీ బజారులో ఉన్న షాహీన్ బంధువల ఇంట్లో బస చేశారు. ఆ తర్వాత లఖ్?నవూకు చెందిన, ఆ నగరంపై పూర్తి అవగాహన ఉన్న ఒక వ్యక్తి(సాక్షి)ని ముజమ్మిల్ సంప్రదించాడు. తాను చెప్పిన రసాయన దుకాణాలకు స్వయంగా వెళ్లి, సదరు కెమికల్స్ భారీ పరిమాణంలో ఉన్నాయో, లేవో కనుక్కోవాలని కోరాడు. ముజమ్మిల్ బయటి వ్యక్తి కావడం వల్ల నేరుగా వెళ్తే అనుమానం వస్తుందని గ్రహించి, ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు స్థానికుడైన ఆ వ్యక్తిని ఈ పని కోసం వాడుకున్నట్లు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి.

**బాంబులు తయారీ కోసం ప్లాన్**

అధికారిక వర్గాల ప్రకారం, ఎర్రకోట పేలుడు కోసం ఈ ఉగ్రవాదులు హరియాణా రాష్ట్రంలో, ఫరీదాబాద్?లోని ఖోరి జమాల్?పూర్?లో ఒక అద్దె ఇంట్లో రహస్యంగా ఉంటూ బాంబులు తయారు చేశారు. అదే విధంగా బాంబులు తయారు చేసేందుకు లఖ్?నవూ నగర శివార్లలో కూడా ఒక నిర్జన ప్రదేశాన్ని వారు వెతికారు. అక్కడ గుట్టుచప్పుడు కాకుండా పేలుడు పదార్థాలు తయారు చేయాలని ప్లాన్ చేశారు. ఎన్?ఐఏ పలువురు ప్రత్యక్ష సాక్ష్యులు చెప్పిన వివరాలను సేకరించింది. తమకు దొరికిన ఆధారాలతో సాంకేతిక విశ్లేషణ (టెక్నికల్ అనాలసిస్?) చేసింది. ఉగ్రవాదులకు నిధులు అందే మార్గాలను ట్రేస్ చేసింది. వీటన్నింటినీ లింక్? చేస్తూ ఎన్?ఐఏ జరిపిన సమగ్ర దర్యాప్తులో, టెర్రరిస్టులు లఖ్?నవూలో చేపట్టాలనుకున్న ఉగ్ర దాడుల గురించి తెలిసింది.

**ఉగ్రకుట్ర భగ్నం చేశారిలా!**

2025 నవంబర్? 10న దేశరాజధాని దిల్లీలో ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు జరిగింది. ఈ ఉగ్రదాడి గురించి మే 14న ఎన్?ఐఏ 7,500 పేజీల ఛార్జ్?షీట్?ను కోర్టులో దాఖలు చేసింది. అందులో ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలు ఉన్నాయి. 'అల్–?ఖైదా ఇన్? ది ఇండియన్ సబ్?కాంటినెంట్?' (ఏక్యూఐఎస్?) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న 'అన్సార్? గజ్వాతుల్ హింద్?' ఉగ్రముఠా ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్?నవూను తమ రహస్య స్థావరంగా మార్చుకోవాలని చూసిందని ఎన్?ఐఏ పేర్కొంది. ఎర్రకోట పేలుడుకు వాడిన బాంబును మళ్లీ అదే సాంతికతతో తయారు చేసి లఖ్?నవూలో వరుస పేలుళ్లు జరపడమే వీరి లక్ష్యమని తెలిపింది. అయితే ఎన్?ఐఏ ఈ ఉగ్రకుట్రను ముందుగానే పసిగట్టడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఉగ్రముఠాలో వైద్యులు ఉండడంతో దీనిని 'డాక్టర్స్ ముఠా' లేదా 'వైట్?కాలర్ టెర్రరిస్టులు' అని పిలుస్తున్నారు. వీరు ముందుగా వైద్య వృత్తిలో ఉండి, ఆ తర్వాత ఏక్యూఐఎస్?, అన్సార్? గజ్వాతుల్ హింద్? తీవ్రవాద సంస్థల భావజాలానికి ఆకర్షితులయ్యారు. అయితే వీరి ఉగ్రకుట్రను ఎన్?ఐఏ భగ్నం చేసింది.

# పద్మ పురస్కారాల ప్రదానం





రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జూ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఇద్దరు పద్మవిభూషణ్, ఆరుగురు పద్మ భూషణ్, 58 మంది పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించగా ఆయన భార్య హేమమాలినీ రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ధర్మేంద్ర పేరు ప్రకటించగానే ఆయన కూతురు అహానా డియోల్ భావోద్వేగానికి గురయ్యారు. అంతకుముందు ఈ గౌరవం తమ కుటుంబానికే కాకుండా యావత్ దేశానికి ఆనంద క్షణం అని హేమా మాలిని ఏఎన్ఐతో అన్నారు. "ఇది మమ్మల్ని చాలా సంతోషపరుస్తుంది, యావత్ దేశం సంతోషంగా ఉంది. ఇది ముందే వచ్చి ఉంటే, ధర్మేంద్రజీ చాలా సంతోషించేవారు. ఆయన్ని చూసి అభిమానులు మరింత సంతోషించేవారు." అని ఆమె అన్నారు.

**హర్మన్‌ప్రీత్ కౌర్‌కు పద్మశ్రీ పురస్కారం**

కళల విభాగంలో ఎన్. రాజమ్ పద్మ విభూషణ్ పౌర పురస్కారాన్ని అందుకున్నారు. ప్రజావ్యవహారాల విభాగంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ, కళల విభాగంలో ఆర్. గణేశ్, వాణిజ్యం–పరిశ్రమలు విభాగంలో ఉదయ్ కోటక్‌లు రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. ప్రజావ్యవహారాల విభాగంలో మరణాంతరం వీకే మల్హోత్రాకు పద్మ భూషణ్ ప్రకటించగా, ఆయన కుమారుడు పురస్కారాన్ని అందుకున్నారు. క్రీడల విభాగంలో భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

మెడిసెన్ విభాగంలో తెలంగాణకు చెందిన వైద్యులు గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి పద్మ అవార్డులు అందుకున్నారు. కళల విభాగంలో దీపికా రెడ్డి పద్మ అవార్డు అందుకోగా సాహిత్యం– విద్య విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెంపటి కుటుంబ శాస్త్రి పద్మ పురస్కారాన్ని అందుకున్నారు. కళల విభాగంలో మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌కు పద్మ అవార్డు ప్రకటించగా ఆయన కుమారుడు పురస్కారాన్ని అందుకున్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కార గ్రహీతల అధికారిక జాబితాను ప్రకటించింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. మొత్తం 113 పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం, వారిలో 45 మంది అన్‌సంగ్ హీరోలను ఎంపిక చేసింది. 2026 సంవత్సరానికిగానూ మొత్తం 131 పద్మ పురస్కారాల ప్రదానానికి రాష్ట్రపతి ఆమోదం తెలుపగా, మిగతా అవార్డులను రెండో విడత జరిగే కార్యక్రమంలో అందజేస్తారని అధికార వర్గాలు తెలిపాయి. కళలు, సాహిత్యం, సామాజిక సేవ, వైద్యం, విద్య, ప్రజా సేవ వంటి వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు సమాజానికి అందించిన విశిష్ట సేవలు, అంకితభావం, దీర్ఘకాలిక కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పౌర పురస్కారాలను అందజేస్తారు.

**పద్మవిభూషణ్?**

ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్
అచ్యుతానందన్(కేరళ)కు మరణానంతరం పద్మవిభూషణ్
కె.టి.థామస్(కేరళ)కు పద్మవిభూషణ్
సాహితీవేత్త పి.నారాయణన్(కేరళ)కు పద్మవిభూషణ్
కళల విభాగంలో ఎన్.రాజాం(ఉత్తరప్రదేశ్)కు పద్మవిభూషణ్

**పద్మభూషణ్?**

నోరీ దత్తాత్రేయుడు (వైద్యం)– అమెరికా
మమ్ముట్టి (కళలు)– కేరళ
అల్కా యాజ్ఞిక్ (కళలు)– మహారాష్ట్ర
కల్లిపట్టి రామసామి పళనిస్వామి (వైద్యం)– తమిళనాడు
పీయూష్ పాండే (మరణాంతరం) (కళలు)– మహారాష్ట్ర
ఎస్‌కేఎం మెయిలానందన్ (సామాజిక సేవ)– తమిళనాడు
శతావధాని ఆర్ గణేశ్ (కళలు)– కర్ణాటక
శిబూ సోరెన్ (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)– ఝార్ఖండ్
ఉదయ్ కొటక్ (వాణిజ్యం–పరిశ్రమలు)– మహారాష్ట్ర
వీకే మల్హోత్రా (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)– దిల్లీ
వెల్లప్పల్లి నటేశన్ (ప్రజావ్యవహారాలు)– కేరళ
విజయ్ అమృత్‌రాజ్ (క్రీడలు)– అమెరికా
భగత్‌సింగ్ కోశ్యారీ (ప్రజావ్యవహారాలు)– ఉత్తరాఖండ్

## రైతులకు తమిళనాడు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..



తమిళనాడు రైతులకు సీఎం విజయ్ శుభవార్త చెప్పారు. సహకార బ్యాంకుల్లో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు గరిష్టంగా రూ.50,000 వరకు రుణమాఫీ లభిస్తుంది. ఈ పథకం వర్తించని ధనిక రైతులకు కూడా రూ.5,000 సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అది కూడా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికే. విజయ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పేద, సన్నకారు రైతులకు అప్పుల నుంచి భారీ ఊరట లభించనుంది. ప్రభుత్వ నిర్ణయం వల్ల తమిళనాడులోని 14.22 లక్షల మంది రైతులకు మేలు జరగనుంది. ఈ రుణ మాఫీ వల్ల ప్రభుత్వానికి రూ.2,044 కోట్ల భారం పడుతుంది. ఇటీవలి కాలంలో సీఎంగా విజయ్ తీసుకున్న కీలక నిర్ణయం ఇది. మరోవైపు కావేరి నదిపై కర్ణాటక ప్రభుత్వం చేపట్టనున్న మేకేదాటు డ్యామ్ ప్రాజెక్ట్ నిర్మాణంపై కూడా అధికారులతో సీఎం విజయ్ చర్చించారు. కర్ణాటక చేపట్టనున్న ఈ ప్రాజెక్టును తమిళనాడు వ్యతిరేకిస్తోంది. దీనివల్ల తమ రాష్ట్రంలోని రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తమిళనాడు ప్రభుత్వం వాదిస్తోంది. కావేరి నదీ జలాల విషయంలో తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇక, మేకేదాటు డ్యామ్ ప్రాజెక్ట్‌కు ఇటీవలే కర్ణాటక ప్రభుత్వం భూమి పూజ నిర్వహించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తమ రైతుల హక్కులకు నష్టం జరుగుతుందనేది తమిళనాడు ప్రభుత్వ వాదన. ఈ విషయంలో గతంలో తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను ఇటీవలే సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ అంశం కేంద్ర నిపుణుల పరిధిలోకి వస్తుందని సుప్రీం కోర్టు తెలిపింది. కోర్టు ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని తదుపరి న్యాయబద్ధమైన చర్యలను వేగవంతం చేయాలని సీఎం విజయ్ ఆదేశించారు. మేకేదాటు డ్యామ్ ప్రాజెక్ట్ ద్వారా తమ రాష్ట్రానికి తాగునీటి సమస్య తీరుతుందని, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడుతుందని కర్ణాటక ప్రభుత్వం చెబుతోంది.

## విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యం

2026 జూన్ 21న జరగనున్న నీట్ పునఃపరీక్షను సజావుగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లకు, అడ్మినిస్ట్రేటర్లకు లేఖ రాశారు. ప్రస్తుతం దేశంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యం, హెల్త్‌ను దృష్టిలో ఉంచుకుని పరీక్షా హాళ్లలో అన్ని అవసరమైన ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మీ రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతంలో పరీక్షలు నిర్వహించే జిల్లా అధికారులు, అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, అలాగే ఇతర విద్యాసంస్థలకు తగిన ఆదేశాలు జారీ చేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. అలాగే అభ్యర్థుల సౌకర్యార్థం సురక్షితమైన తాగునీరు, కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాల న్నారు. విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. పరీక్ష నిర్వహించే రోజున అంటే జూన్ 21న అభ్యర్థుల కోసం తగిన రవాణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా రాష్ట్రాలను కోరారు.

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ మండిపడింది. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లబ్ధి పొందుతున్నారని ప్రశ్నించింది. సామాన్య ప్రజల పొదుపును తగలబెట్టడానికి, మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లిందని విమర్శించింది. గత 10 రోజుల్లో ఇంధన ధరలను పెంచడం ఇది నాలుగోసారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశాన్ని దోచుకోవడం వల్ల రైతులు, చిన్న పరిశ్రమలు, సమాజంలోని ప్రతి వర్గం నష్టపోతున్నారని ఆరోపించింది. ప్రభుత్వం పౌరుల జేబులను "నిశ్శబ్దంగా దోచుకుంటోంది" కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఎన్నికల సమయంలో ఇంధన ధరలను అదుపులో ఉంచినప్పటికీ, ఇప్పుడు వాటిని విడతల వారీగా పెంచుతున్నారని, ఇకపై అవి మరింత పెరుగుతూనే ఉంటాయని ఆయన ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'ద్రవ్యోల్బణ మనిషి మోదీ' అని అభివర్ణిస్తూ, రానున్న 'ఆర్థిక తుపాను' గురించి తాను గతంలోనే హెచ్చరించానని, అయితే ఆ సమయంలో ప్రధానమంత్రి ఎన్నికల ప్రచారంపైనే దృష్టి సారించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఈ పెరుగుదల ధోరణి ఇలాగే కొనసాగుతుందని రాహుల్ గాంధీ అన్నారు. "ద్రవ్యోల్బణ సూత్రధారి మోదీ మళ్లీ ఆయన పనితనం చూపించారు. మీ జేబును నిశ్శబ్దంగా దోచుకునేలా పెట్రోల్, డీజిల్ ధరలను విడతల వారీగా పెంచుతున్నారు. కానీ మోదీ ఆ ??సమయంలో ఎన్నికలతో బిజీగా ఉన్నారు. ఎన్నికలు ముగియగానే, పెట్రోల్–డీజిల్ ధరను రూ.8 పెంచారు. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, మిగతా సమయంలో ప్రజల జేబులకు చిల్లు పెట్టడమే ద్రవ్యోల్బణ మానవుడు మోదీ చేసే ఏకైక పని"

**'ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదు'**

ఇంధన ధరల పెరుగుదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా స్పందించారు. ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదని ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2004, 2014 మధ్య యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు 175.34 శాతం పెరిగాయని ఖర్గే వెల్లడించారు. కానీ 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41 మాత్రమే అన్నారు. అదే మోదీ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు, ఒక్క సెంట్ కూడా పెరగలేదన్నారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటి వరకు పెట్రోల్ ధరను 43.01 శాతం పెంచిందన్నారు.

**67.87 శాతానికి పెరుగుదల**

డీజిల్ ధరలను లీటరుకు 56.71 నుంచి 95.20 రూపాయలకు పెంచిందని ఖర్గే విమర్శించారు. ఇది 67.87 శాతం పెరుగుదల అని ఖర్గే చెప్పారు. మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్లలో ప్రజల నుంచి 43 లక్షల కోట్లను లూటీ చేసిందని అయన దుయ్యబట్టారు. అంటే రోజూ 1,000 కోట్ల రూపాయల చొప్పున దోపిడీ చేసిందని ఆరోపించారు. ప్రజల కంటే లాభాలకే ప్రాధాన్యత ఇవ్వడం బీజేపీ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌పై మరో దెబ్బ లాంటిదని పేర్కొన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ వల్ల నష్టపోతోందని ఖర్గే పేర్కొన్నారు. "గత 12 ఏళ్లలో ప్రభుత్వం రూ. 42 లక్షల కోట్లు దోచుకుంది. ఇది రోజుకు దాదాపు రూ.1,000కి సమానం. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌లకు మరో దెబ్బ. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి అంశంపై ప్రభావాన్ని చూపుతుంది. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తుంది" అని ఖర్గే అన్నారు.

## నీట్ గుణపాఠాలు నేర్చుకోవడం లేదు

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్–యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గతంలో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ అలోక్ ఆరాధే నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. గతంలో కూడా ఇదే అంశం సుప్రీంకోర్టు దృష్టికి వచ్చిందని, అప్పట్లో కోర్టు సూచనల మేరకు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేసింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫారసులు అమలయ్యాయా లేదా అన్న విషయంపై ఎన్టీఏ పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గురువారం లోపు ఆ నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ఇది బాధాకరం. గత ఘటనల నుంచి వారు ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదు. ఈ అంశం ఇప్పటికే కోర్టు ముందుకు వచ్చింది. అప్పట్లో ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ పలు సూచనలు చేసింది. ఇప్పుడు ఆ సూచనల అమలుపై స్పష్టత కావాలి" అని కోర్టు పేర్కొంది. ఈ వ్యవహారంపై ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా), యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) సహా పలు సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. నీట్ పరీక్ష నిర్వహణలో వరుసగా జరుగుతున్న లోపాలు, ప్రశ్నపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని పిటిషనర్లు వాదించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఏను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని లేదా దాని స్థానంలో స్వతంత్ర, పారదర్శక సంస్థను ఏర్పాటు చేయాలని కోర్టును కోరారు. ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్–యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ పరీక్షను ఎన్టీఏ నిర్వహించింది. అయితే లీక్ ఆరోపణలు తీవ్రరూపం దాల్చడంతో మే 12న పరీక్షను రద్దు చేశారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కోర్టులో కీలక వాదనలు వినిపించారు. ఇప్పటికే 22 లక్షలకుపైగా విద్యార్థులు ఈ వ్యవస్థపై నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. వరుసగా జరుగుతున్న లీక్ ఘటనలు విద్యార్థుల ప్రాథమిక హక్కులపై నేరుగా దాడి చేసినట్లేనని వాదించారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని తెలిపారు. ఇంకా, మళ్లీ నిర్వహించే పరీక్షలను ఒక హైపవర్ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించాలని పిటిషనర్లు కోరారు. ఆ కమిటీలో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలను సభ్యులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతో భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు జరగకుండా అడ్డుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ నేతృత్వం వహించిన విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. ఆ కమిటీ సూచనల అమలుపై కూడా వివరాలు ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. "కోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు పరిస్థితిని తెలియజేస్తూ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్‌గా కె. రాధాకృష్ణన్ నివేదిక సమర్పించాలి" అని పేర్కొంది. నీట్ పరీక్ష నిర్వహణలో పారదర్శకత, భద్రత అంశాలు మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్య ప్రవేశాల కోసం ఈ పరీక్ష రాస్తుంటారు. ఇలాంటి కీలక పరీక్షల్లో వరుసగా లీక్ ఆరోపణలు రావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతోంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం: ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి









**ఆలూరులో ఘనంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టిన 8 నెలల్లోనే 5వ సారిం**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన వైకుంఠం జ్యోతి**

**లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం**

ఆలూరు/హోళగుంద,మే 25, ప్రజా జ్యోతి న్యూస్ – ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ప్రాణాలను కాపాడే ఒక గొప్ప వరమని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. సోమవారం ఆలూరులోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 943584/- రూపాయల సి ఎం రిలీఫ్ ఫండ్ విలువగల చెక్కులను

వైకుంఠం జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల కార్పొరేట్ వైద్యం అందుకోలేని పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సాయం అందేలా తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు.

**రికార్డు స్థాయిలో సేవలు**

వైకుంఠం జ్యోతి ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన కేవలం 8 నెలల స్వల్ప వ్యవధిలోనే, ఇది 5వ సారి చెక్కుల పంపిణీ కార్యక్రమం కావడం విశేషం. ఇంత తక్కువ సమయంలో ఐదు సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించి, పేదలకు అండగా నిలవడం పట్ల స్థానిక ప్రజలు, లబ్ధిదారులు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తమకు కష్టం వస్తే తక్షణమే స్పందిస్తూ, నిరంతరం ప్రజల చెంతనే ఉంటున్న వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ లకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రజలకు సేవ చేయడంలో రాజీపడము ---- వైకుంఠం జ్యోతి**

పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని,భవిష్యత్తులోనూ ఆలూరు నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలా సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని వైకుంఠం జ్యోతి స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల కన్వీనర్లు,జిల్లా స్థాయి నాయకులు,టిడిపి అనుబంధ సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రితో సహ పలువురు నాయకులను మర్యాద పూర్వకంగా కలసిన అబిరుచి మదు.లోకేశ్వర రెడ్డి




**నంద్యాల:మే=25 ప్రజాజ్యోతి** జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు గారితో కలిసి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి గారిని, బి జె వై మ్ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి గారిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి గారిని, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ ప్రశిక్షణ రాయలసీమ ఇంచార్జ్ గాలి పుష్పలత గారిని మర్యాదపూర్వకంగా కలిసి నంద్యాల జిల్లాకు ఆహ్వానించడం జరిగింది ధన్యవాదాలు మీ భవదీయుడు ఓ లోకేశ్వర రెడ్డీ భారతీయ జనతా పార్టీ కోయిలకుంట్ల మండల అధ్యక్షులు.

## కేసీ కాలువ నేడు.. నాడు




**నంద్యాల:మే=25 ప్రజాజ్యోతి** కర్నూలు కడప కాలువను షార్ట్ కట్‌లో కేసీ కాలువ అంటారు. రాయల సీమకు తాగు సాగునీటి అవసరాలు తీర్చే ఈ ప్రధాన కాలువ.. వైసిపి హయాంలో మురుగు మయంగా మా రింది. కూటమి ప్రభు త్వం వచ్చాక కేసీ కాలువను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

## నంద్యాల జిల్లాలో వడ్డెర్లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాజీవ్ రంజన్ మిశ్ర

**(ఐఎఎస్) గారిని కలిసి నంద్యాల జిల్లా**

**లవడ్డెర సంఘం నాయకులు**

**వినతిపత్రం సమర్పించారు.**




**నంద్యాల:మే=25 ప్రజాజ్యోతి** ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో వడ్డెర సామాజిక వర్గానికి ఇప్పటివరకు సరైన రాజకీయ ప్రాధాన్యత లభించలేదని, మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జడ్పీటీసీ చైర్మన్ వంటి ముఖ్యమైన స్థానాల్లో వడ్డెర్లకు అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇచ్చి రాజకీయంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డె చక్రధర్, సీనియర్ నాయకులు శిల్పి సుబ్బారాయుడు, వల్లెపు సుబ్బారాయుడు, సంపంగి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఇబ్బందిగా ఉన్న రెండుసార్లు ఫోటో యాప్ రద్దు చేయాలి. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం



**కోవెలకుంట్ల:మే=25 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలోని స్థానిక ఉపాధి హామీ పథకం మండల ఆఫీసు ముందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు ఇబ్బందిగా ఉన్న రెండుసార్లు ఫోటో యాప్ రద్దు చేయాలని ధర్నా నిర్వహించి అనంతరం సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ నరసింహ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఏం సుధాకర్ ,మండల కార్యదర్శి రాములమ్మ లు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉదయం 5 ,30 నుండి 9:30 వరకు పనులు చేపట్టాలని, అలాగే ఎండాకాలము దృష్టిలో పెట్టుకొని కూలీలకు మజ్జిగ పంపిణీ ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు ,పనిచేసే చోట టెంట్ సౌకర్యం కల్పించాలి. అదేవిధంగా కూలీలు వడదెబ్బ వల్ల మరణించిన ,ఏదైనా ప్రమాదానికి గురైన రెండు లక్షల పరిహారం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు శోభారాణి ,ప్రమీల,నిర్మల, మరియా రోజి, ఈశ్వరమ్మ, ఓబులేసు, సరోజ మరియు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెరువుల్లో నీరు ఖాళీ.

**ఎండనున్న మూగజీవాల గొంతులు.**



**నంద్యాల (రుద్రవరం.) ప్రజాజ్యోతి** ఈ ఫోటోలో కనిపిస్తున్న నీరు వర్షానికి పారుతున్న నీరు అనుకుంటే పొరపాటు పడ్డట్టే. ఇది మన రుద్రవరం మండలంలోని కొండమాయపల్లి చిన్నరాజు చెరువులో చేపలను పట్టుకోవడానికి నీరునంత తూముల ద్వారా వదలడంతో గ్రామంలోని వీధుల్లో వర్షపునీరుల పారుతుంది. ఈ నీరంతా వృధాగా పోవడంతో పశువులకు త్రాగడానికి నీరు లేక ఇబ్బందులు పడవలసి వస్తుంది. కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం చేపలను చెరువులో పెంపకం చేపట్టి వాటి ద్వారా వచ్చే లక్షలాది రూపాయలు ఆదాయం గడిస్తున్నారు. వారి స్వార్థం కోసం మూగజీవాలకు నీరు లేకుండా పోతుంది. సంబంధిత అధికారులు తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెరువుల్లో ఉన్న నీటిని వదలకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ప్రారంభమైన ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**హోళగుంద, మే 25, ప్రజా జ్యోతి న్యూస్ –** స్థానిక జెడ్.పి.హెచ్.ఎస్. ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి..ఈ కేంద్రానికి వివిధ మాధ్యమాలకు చెందిన మొత్తం 173 మంది విద్యార్థులు కేటాయించబడ్డారు. మొదటి రోజు ఇంగ్లీష్ మీడియం మొత్తం 173 మంది విద్యార్థులకు గానూ 144 మంది పరీక్షకు హాజరయ్యారని, 29 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని విద్యాధికారులు సుధారాణి,కబీర్ సాబ్ తెలిపారు.అదేవిధంగా కన్నడ మీడియంలో మొత్తం 18 మంది విద్యార్థులు కేటాయించబడగా, వారిలో 13 మంది పరీక్ష రాశారనీ, 5 మంది విద్యార్థులు హాజరుకాలేదన్నారు. తెలుగు మీడియంలో అత్యధికంగా 154 మంది విద్యార్థులు కేటాయించబడగా, వారిలో 131 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారనీ,23 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.ఉర్దూ మాధ్యమంలో ఒక విద్యార్థి కేటాయించబడగా, సదరు విద్యార్థి పరీక్షకు గైర్హజరైనట్లు ఎంఈఓ లు తెలిపారు.పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

## హత్యా రాజకీయాలకు పెట్టిన పేరు తెలుగుదేశం పార్టీ విలువలు విశ్వతనీయత గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదు కేశవ్

**మీడియా ముఖంగా ధ్వజమెచ్చిన వై విశ్వేశ్వర్ రెడ్డి గారు**



**మే 25 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం జిల్లా కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ పిఎసి మెంబర్ వై విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వానికి గాని ఈ తెలుగుదేశం పార్టీకి గాని రాజశేఖర్ రెడ్డి గారి కుటుంబాన్ని విమర్శించే స్థాయి గాని జగన్ గారిని విమర్శించే అర్హత గాని లేదు. అయ్యా చంద్రబాబు నువ్వు కుటుంబాల గురించి మాట్లాడతావు నువ్వు నీ సోదరులకి ఏమాత్రం న్యాయం చేశావు నీ తల్లిదండ్రులను ఏమాత్రం గౌరవాన్ని ఇస్తున్నావో తెలుసుకో నీ సొంత బావమరిది హరికృష్ణను వారి కొడుకు జూనియర్ ఎన్టీఆర్కు ఏ విధమైన గౌరవం ఇస్తున్నారో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తెలుసు మీలాంటి వాళ్ళ మా వైయస్ జగన్ గారి కుటుంబాన్ని గురించి మాట్లాడడం సిగ్గుచేటు. ఇక్కడ ఉరవకొండ నియోజకవర్గం లో ఆర్థిక మంత్రిగారు రాజశేఖర్ రెడ్డి గారిని వారి కొడుకును విమర్శిస్తారు నీకు ఏమి నైతిక అర్హత ఉంది నువ్వు కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజారుస్తున్నావ్ హత్య రాజకీయాలకు మారుపేరు మీ కుటుంబం మా నాన్న మరియు మా సోదరుల హత్యకు ప్రధాన సూత్రధారులు మీరు కాదా రాజకీయంగా గ్రామాలలో ఎవడు అడ్డొచ్చిన వారిని హతమార్చే నైజం మీది కాదా దొంగసారాకు కల్తి మద్యనికి పేకాట స్థావరాలకు కేరాఫ్ అడ్రస్ మీ బ్రదర్స్ కదా మీ పార్టీని బందిపోటు పార్టీ అనాలా లేదా ఏమని సంబోధించాలో మీరే చెప్పండి అక్కడ ఉన్న సైకిల్ గుర్తు తీసేసి గద్ద గుర్తు పెట్టుకోండి ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గద్దల్ల పీక్కుతింటున్నారు . మీరు చేస్తున్న అరాచకాలకు దోపిడీలకు రాబోవు రోజుల్లో రాష్ట్రం కచ్చితంగా ఆర్థిక సంక్షేమం ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆయన మీడియా ముఖంగా తెలియజేశారు.ఈ విలేకరుల సమావేశంలో అధికార ప్రతినిధి వీరన్న, మీడియా కోఆర్డినేటర్ కె.వి రమణ, కుడేరు మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి, నరేష్ స్టూడెంట్ వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలకు గుడ్ న్యూస్.. భారీగా నిధులు.



**నంద్యాల:మే=25ప్రజాజ్యోతి** దేశంలోని గ్రామీణ సంస్థల రూపురేఖలు మార్చేందుకు 16వ ఆర్థిక సంఘం భారీగా నిధులు కేటాయించింది.2030-31 వరకు ఐదేళ్ల కాలానికి రూ.4,35,236 కోట్ల గ్రాంట్ ను సిఫార్సు చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులిచ్చింది. ఇందులో ఆంధ్రకు రూ.16,627 కోట్లు, తెలంగాణకు రూ.9,968 కోట్లు కేటాయించింది. ఈ నిధులను గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ఇతర పనుల కోసం ఉపయోగించాలని మార్గదర్శకాల్లో పేర్కొంది.

# అనుమతులు లేని రావుస్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

--ఎఐఎస్ ఎఫ్

**నంద్యాల:మే=25 ప్రజాజ్యోతి** రావుస్ జూరియల్ కళాశాలకు ఎన్ని చోట్ల అనుమతులు ఉన్నాయి? ఎన్నిచోట్ల కళాశాల నిర్వహణ జరుగుతుంది? అనుమతులు నిల్--వసతులు నిల్ వసూల్ ఫుల్ అదే రావు జూనియర్ కళాశాల యాజమాన్యం స్టైల్ అనుమతులు ఒకచోట- కళాశాల నిర్వహణ ఒక చోట కళ్ళుండి చూడలేని పరిస్థితిలో చేతులుండి చర్యలు తీసుకోలేని పరిస్థితిలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా అనుమతులు లేకుండా నాలుగు బ్రాంచ్ లను నడుపుతున్న రావు జూనియర్ కళాశాలలను సీజ్ చేయాలి-నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ ధనుంజయ్ గారికి ఫిర్యాదు చేసిన ఎఐఎస్ ఎఫ్ నంద్యాల జిల్లా నేతలు రావుస్ జూనియర్ కళాశాలపై జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు చర్యలు తీసుకోకపోతే రేపు(డిఐవిఒ) జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయాన్ని ముట్టడి స్తాం ప్రభుత్వ నిల నిబంధనలు ఉల్లంఘిస్తూ కమర్షియల్ కాంప్లెక్స్ లో కళాశాల నిర్వహిస్తున్న రావు జూనియర్ కళా శాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



సిఐ క్యాంపస్ పేరుతో ఒకే క్యాంపస్ లో రావుస్ జూనియర్ కళాశాల,రావుస్ డిగ్రీ కళాశాల నిర్వహణ ఎంతవరకు సమం జసం.ఎంసెట్లో పేరుతో విద్యార్థుల నుండి లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న రావుస్ జూనియర్ కళాశాల యాజ మాన్యం నుండి వస్తున్న మామూళ్ల మత్తులో పడి చర్యలు తీసుకోవడంలో విఫలమైన జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు

# నందిగామలో మార్మోగిన గీతా శ్లోకాలు ఘనంగా ప్రారంభమైన శిక్షణ తరగతులు





విద్యార్థుల్లో నైతిక విలువల పెంపే ధ్యేయం

భక్తి, దేశభక్తి, సంస్కారాల బాటలో చిన్నారులు

సంస్కారవంతమైన తరం నిర్మాణమే లక్ష్యం: కరి చిన్న శ్రీనివాసరావు

**ఎటపాక, మే 25 (ప్రజాజ్యోతి):**ం పోలవరం జిల్లా ఎటపాక మండలం నందిగామ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేసవి సెలవులను పురస్కరించుకుని ఈ నెల 24 నుంచి ప్రారంభమైన ఈ శిక్షణా కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగనుందని చింతూరు డివిజన్ సమరసత సేవ ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో పిల్లలకు చదువుతో పాటు సంస్కారం, నైతిక విలువలు కూడా అత్యంత అవసరమన్నారు. దేవాలయాలను కేంద్రాలుగా చేసుకుని పిల్లల్లో దైవభక్తి, దేశభక్తిని పెంపొందించేందుకు సమరసత సేవ ఫౌండేషన్ కృషి చేస్తోందని పేర్కొన్నారు.పెద్దలను గౌరవించడం, తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండడం, గురువుల పట్ల మర్యాదగా ప్రవర్తించడం వంటి విలువలను అలవర్చడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని వివరించారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు గీతా శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో సమరసత సేవ ఫౌండేషన్ ప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుక్క చత్రపతి రెడ్డి స్మారకార్థం మండుటెండల లదృష్ట్యా ఉపాధి హామీ వేతనదారులకు టోపీలు పంపిణీ









**మెలియాపుట్టి (ప్రతినిధి) ప్రజాజ్యోతి మే 25 :** ఈరోజు మెలియాపుట్టి మండల కేంద్రంలో దుక్క చత్రపతి రెడ్డి స్మారకార్థం కుమారుడు దుక్క నరసింహారెడ్డి (బాబు) మండుతున్న ఎండలు దృష్ట్యా ఉపాధి హామీ వేతన దారుల ఇబ్బందులు చూసి చలించి, ఉపాధి హామీ వేతన దారులకు తలకు టోపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి (బాబు) మాట్లాడుతూ వేతనదారులు మండు వేసవిలోనూ ఉపాధి హామీ పనులు చేస్తూ ఇబ్బందులు పడుతుండడాన్ని గమనించి, వారికి ఎండ నుండి ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యం తో తన తండ్రి జ్ఞాపకార్థం తలకు టోపీలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. అలాగే గ్రామ ప్రజలకు ఎటువంటి సహాయం కావాలన్నా, మా నాన్నగారి జ్ఞాపకార్థం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య,ఉపాధి హామీ మేట్లు, స్థానిక యువకులు పట్నాన ఈశ్వరరావు రెడ్డి, నిద్రబింగి విజయ్ కుమార్ రెడ్డి, ఉలాస రామ్ రెడ్డి, మారం వెంకట్రావు, దల్లి చిన్నబాబు, గంప శ్యామ్, మురళీమోహన్ పాత్రో, పట్నాన మన్మధరావురెడ్డి, పరపటి రవికుమార్ రెడ్డి, నక్కల కిరణ్ కుమార్ రెడ్డి, పరపటి వినోద్ కుమార్ రెడ్డి , మాడుగుల మణికంఠ, ప్రసాదు, బాలు స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్‌లో భద్రాద్రి కొత్తగూడెంకు పతకాల పంట

రాష్ట్ర స్థాయి పోటీల్లో 7 పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు

వివరాలు వెల్లడించిన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి

**ఎటపాక, మే 25 (ప్రజాజ్యోతి):**ంహైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో నిర్వహించిన సబ్‌జూనియర్, జూనియర్, మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. మొత్తం 4 బంగారు, 1 రజిత, 2 కాంస్య పతకాలతో కలిపి ఏడు పతకాలు సాధించినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి తెలిపారు. భద్రాచలంలోని సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన మోడెమ్ వంశీ, డివి శంకర్రావు బంగారు పతకాలు సాధించగా, పాల్వంచకు చెందిన పి. రాజేష్ కూడా స్వర్ణ పతకం దక్కించుకున్నారు.మణుగూరుకు చెందిన తోలెం పార్థ



టెండూల్కర్ మరో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. దివాకర్ రజిత పతకం సాధించగా, మహంతి వెంకటకృష్ణాజీ, శేషు కాంస్య పతకాలు గెలుచుకున్నారు. విజేత క్రీడాకారులను పలు క్రీడా సంఘాల ప్రతినిధులు, రాజ కీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించారు.

## మాజీ సైనికుల మజ్జిక వితరణ.

రుంకురామకృష్ణ జాయిశీట్ సెక్రటరీ



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-**యం. నరేష్.పాతపట్నం మరియు పరిసర ప్రాంత మాజీ సైనికుల సమాజ సేవ వేసవిలో నాణ్యమైన మరియు చల్లని మజ్జిగ వితరణ పాదచారులకు వాహనదారులకు మరియు సామాన్య ప్రజలకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల వరకు మజ్జిగ వితరణ చేయుచున్నారు స్థలం పాతపట్నం సామాజిక హాస్పిటల్ దగ్గర వైఎస్ఆర్ విగ్రహం దగ్గర ప్రతి మంగళవారం శుక్ర శనివారము లు మాజీ సైనికులు అసోసియేషన్ తరపున దీనికి ప్రెసిడెంట్ టంకాల రామారావు సెక్రటరీ రుంకు రామకృష్ణ జాయింట్ సెక్రెటరీ గంగాధర్ రావు చైర్మన్ ఆకుల అయోధ్యరావు.

## తిరుమల సమాచారం:



**నంద్యాల:మే=25 ప్రజాజ్యోతి** తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ . ఉచిత దర్శనం కోసం అన్ని కంపార్ట్మెంట్లు నిండి, శిలాతోరణం వరకు లైన్ లో వేచి ఉన్న భక్తులు . ఉదయం 8 గంటల తరువాత వెళ్లే సర్వదర్శనం భక్తులకు 18-24లి గంటల సమయం పడుతుంది. 300లి రూ.. శీఘ్రదర్శనంకు 3--5లి గంటల సమయం పడుతుంది. సర్వ దర్శనమ్ టోకెన్ పొందిన భక్తులకు 4 నుండి 6లి గంటల సమయం పడుతుంది. నిన్న స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 98,058 49,234లి మంది భక్తులు నిన్న స్వామివారికి తలనీలాలు సమర్పించారు. నిన్న స్వామి వారి హుండీ ఆదాయం 4.09 కోట్లు ఓం నమో వేంకటేశాయ.

## ఎమ్మెల్యే ఎంజీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అబ్జర్వర్ డొంకాడ రామకృష్ణ.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ఎమ్మెల్యే ఎంజీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పార్టీ అబ్జర్వర్ డొంకాడ రామకృష్ణ పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని శాసనసభ్యులు వారి కార్యాలయంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు ని పార్టీ అబ్జర్వర్, శ్రీ డొంకాడ రామకృష్ణ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ నెల 27,28వ తేదీల్లో జరుగుతున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, పార్టీ కార్యక్రమాల నిర్వహణపై మండల నాయకులతో సమీక్ష నిర్వహించారు.

## తిరుమల పాదయాత్ర నాల్గవ రోజుకు చేరిన భక్తులు

గోవిందా గోవిందా అనే నామస్మరణం



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం పొన్నంపల్లి గ్రామానికి చెందిన 34 మంది భక్తులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా నాల్గవ రోజుకు చేరుకుంది. భక్తులు భక్తిశ్రద్ధలతో “గోవిందా... గోవిందా...” నామస్మరణ చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ పాదయాత్రలో వెంకటకృష్ణ, పెదరాజు, వీరాంజనేయులు, నాగయ్య, మారిన, లింగమయ్య, వెంకట ప్రసాద్, కరిముల్లా, అచ్చయ్య, మా దేవా, సురేష్, సుబ్బయ్య, డోలో సుబ్బయ్య తదితరులు పాల్గొంటున్నారు. మార్గమధ్యంలో గ్రామ ప్రజలు యాత్రికులకు తాగునీరు, అల్పాహారం అందిస్తూ సహకారం అందిస్తున్నారు. భక్తులు తిరుమల చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని గ్రామ ప్రజల సుఖశాంతులు, మంచి వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నట్లు తెలిపారు.

## ఏపీలో తీవ్రరూపం దాల్చుతున్న ఎండలు.



**నంద్యాల:మే=25 ప్రజాజ్యోతి** మూడు రోజులపాటు కొనసాగనున్న వడగాలులు..అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరికలు.నేడు ఏపీలోని 29 మండలాల్లో తీవ్ర వడగాలులు.. 166 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం. 45-47 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం.. ఉ.11 గంటల నుండి సా.4 గంటల సమయంలో ప్రజలు బయటకు రావొద్దని సూచన.

# పండుగలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలి





**ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల**

**బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం**

**హోళగుంద, మే 25, ప్రజా జ్యోతి న్యూస్ –** పండుగలను భక్తిశ్రద్ధలతో, అత్యంత ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల పిలుపునిచ్చారు.త్వరలో రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని హోళగుంద స్థానిక పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ (పీస్ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ముస్లిం పెద్దలు, వివిధ వర్గాల ప్రముఖులు హాజరయ్యారు.ఈ సమావేశంలో సీఐ, ఎస్సై మాట్లాడుతూ పండుగలు అనేవి సమాజంలో సోదరభావాన్ని, శాంతిని పెంపొందించడానికి దోహదపడాలని, అందరూ కలిసికట్టుగా పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాలలో (సోషల్ మీడియా) వచ్చే ఎలాంటి అవాస్తవాలను, వదంతులను ప్రజలు నమ్మరాదని.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పండుగ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరపున అన్ని ముందస్తు జాగ్రత్తలు, గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు,ఇరు వర్గాల పెద్దలు,వివిధ సంఘాల నాయకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం

# ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి









**ఆలూరులో ఘనంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టిన 8 నెలల్లోనే 5వ సారి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన వైకుంఠం జ్యోతి**

**లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం**

**ఆలూరు/హోళగుంద,మే 25, –** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ప్రాణాలను కాపాడే ఒక గొప్ప వరమని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. సోమవారం ఆలూరులోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 943584/– రూపాయల సి ఎం రిలీఫ్ ఫండ్ విలువగల చెక్కులను వైకుంఠం జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందులో భాగంగా హోళగుంద మండలానికి చెందిన మన్సూర్ సాబ్ కు రూ.60,834 రూపాయలు,ఎల్లార్తి గ్రామానికి చెందిన తోవి.శివ శంకర్ కు రూ.45195 రూపాయలు సి ఎం సహాయ నిధిని మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల కార్పొరేట్ వైద్యం అందుకోలేని పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సాయం అందేలా తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు.

**రికార్డు స్థాయిలో సేవలు**

వైకుంఠం జ్యోతి ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన కేవలం 8 నెలల స్వల్ప వ్యవధిలోనే, ఇది 5వ సారి చెక్కుల పంపిణీ కార్యక్రమం కావడం విశేషం. ఇంత తక్కువ సమయంలో ఐదు సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించి, పేదలకు అండగా నిలవడం పట్ల స్థానిక ప్రజలు, లబ్ధిదారులు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తమకు కష్టం వస్తే తక్షణమే స్పందిస్తూ, నిరంతరం ప్రజల చెంతనే ఉంటున్న వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ లకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రజలకు సేవ చేయడంలో రాజీపడము ---- వైకుంఠం జ్యోతి**

పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని,భవిష్యత్తులోనూ ఆలూరు నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలా సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని వైకుంఠం జ్యోతి స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల కన్వీనర్లు,జిల్లా స్థాయి నాయకులు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్,యువ నాయకులు గిరి,వలి బాషా,వీరేంద్ర,తాహెర్,తిక్క స్వామి,మల్లి, రారావి సిద్దు,టిడిపి అనుబంధ సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల వద్ద ఉన్న జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**పెరిగిన ఎరువల ధరలను తగ్గించి. పాత రేట్లకి రైతులకు అందించాలి.**

**జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రతిపాదన పూర్తి చేయాలి.**



**నంద్యాల:మే=25 ప్రజాజ్యోతి** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ గారికి వినతి పత్రం అందించ్చారు రైతు సంఘం (ఎఐకేయస్)జిల్లా కార్యదర్శి జి సోమన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు. ఏ సుబ్బారెడ్డి కే భాస్కర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాయక్ వై నాయకులు మాట్లాడుతూ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా సమన్వయ కమిటీ. జిల్లాలోని రైతుల, కౌలు రైతుల, ఉపాధి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ. మన జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందువల్ల అవసరమైన అన్ని రకాల నాణ్యమైన సబ్సిడీ విత్తనాలను అందుబాటులో ఉంచాలని మరియు పెరిగిన రేట్లు కాకుండా పాత ధరలకే రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను ప్రభుత్వమే రైతు సేవ కేంద్రాల ద్వారా అందించాలని, మరమ్మత్తులకు నోచుకోని అలగనూరు, గోరుకల్లు రిజర్వాయర్ల పనులను వెంటనే ప్రారంభించి మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నాము. అలాగే కౌలు రైతులకు అవసరమైన గుర్తింపు కార్డులను ప్రభుత్వం ముందుగానే అందజే సి, ఈ ప్రాబ్లం ఆధారంగా కౌలు రైతులకు సబ్సిడీ విత్తనాలు ఎరువులు మరియు పంట రుణాలు సకాలంలో ఇవ్వాలని కోరుతున్నాము. మన జిల్లాలో వ్యవసాయ కూలీలతోపాటు, కౌలు రైతులు, పేద రైతులకు ఉపాధి కల్పిస్తున్నటువంటి జి రామ్ జి ఉపాధి పనులు అన్ని గ్రామాల్లో మొదలు పెట్టాలని, పని జరుగుతున్న చోట కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఫేస్ యాప్, రెండు పూటలా పని విధానం రద్దు చేయాలని, అవసరమైన అన్ని రకాల పనిముట్లను ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాము. అలాగే రైతులు కూలీలు ప్రజలందరి పైన భారాలు పడే విధంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ మరియు ఎరువుల ధరలను తగ్గించి ప్రజలపై భారం పడకుండా చేయాలని లేనిచో. తగ్గించేంతవరకు రైతులతో వ్యవసాయ కార్మికులతో కలిసి భారీ ఎత్తున ఆందోళన చేపడుద్దామని హెచ్చరించారు. అభివందనములతో, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా సమన్వయ కమిటీ. నంద్యాల.

## చెందుర్తి చెరువుల పూడికతీత పనులకు రూ. 20.29 లక్షలు మంజూరు

**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నిధుల కేటాయింపుపనులను ప్రారంభించిన డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** చెందుర్తి గ్రామంలోని పలు చెరువుల అభివృద్ధికి రూ. 20.29 లక్షల నిధులు మంజూరయ్యాయి. గ్రామానికి చెందిన అవా ట్యాంక్, అచ్చియ్య ట్యాంక్, పేరయ్య ట్యాంక్, కొత్తలంకవారి చెరువుల పూడికతీత, మరమత్తు పనుల కోసం ఈ నిధులను కేటాయించారు. పిఠాపురం శాసనసభ్యులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ నిధులు మంజూరు కాగా, సోమవారం ఈ పూడికతీత పనులను అధికారికంగా ప్రారంభించారు.గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పినకా వెంకట్రావు, పినకా దుర్గాప్రసాద్, చెందుర్తి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు సుర్నీడి శ్రీను, ఇరిగేషన్ ఏఈ పద్మజ, పెద్ద చెరువు ప్రెసిడెంట్ కుక్క నూకరాజు, వైస్ ప్రెసిడెంట్ నక్క సింహాచలం మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెరువుల పూడికతీత ద్వారా సాగునీటి ఇబ్బందులు తొలగుతాయని ఈ సందర్భంగా నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## వర్చువల్ మహానాడు ను విజయంతో చేయండి

## మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్



**తాళ్లపూడి, మే 25, ప్రజాజ్యోతి న్యూస్** తెలుగుదేశం పార్టీ ఈనెల 27, 28 తేదీల్లో వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడు ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు తాళ్లపూడి మండలం అధ్యక్షుడు సిద్ధా దుర్గాప్రసాద్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రతి ఏటా ఎం తో ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చే మహానాడు ను పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు మరియు టిడిపి వర్కిం గ్ ప్రెసిడెంట్ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు వర్చువల్ విధానంలో మహానాడు వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తాళ్లపూడి మండలంలో సాయి తేజ థియేటర్ మరియు బల్లిపాడు లోని కాకర్ల కల్యాణ మండపంలో స్క్రీన్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కాబట్టి పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానాడు వేడుకలు తిలకించేందుకు ప్రజలు, అభిమానులను కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చొరవ తీసుకునిమహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## అధిక ధరలకు ఎరువులు,విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

--- ఏఓ ఆనంద్ లోకదళ్ హెచ్చరిక



**హోళగుంద, మే 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:–** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నందున, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, మరియు పురుగుమందులను డీలర్లు నిర్ణీత ధరల కంటే ఎక్కువ రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ హెచ్చరించారు.సోమవారం మండల కేంద్రంలో అగ్రి ఇన్‌పుట్ డీలర్లు, ముఖ్యంగా ఎరువుల వ్యాపారులతో ఆయన ఒక ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాపారులు పాటించాల్సిన పలు నిబంధనలను ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటల విస్తీర్ణానికి అనుగుణంగా మార్కెట్లో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను వ్యాపారులు తగినంత పరిమాణంలో నిల్వ ఉంచుకోవాలనీ, రైతుల నుంచి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతిని సేకరించి, వారి పంట అవసరాలకు అనుగుణంగా 1వ, 2వ, 3వ విడతల్లో (మోతాదుల్లో) మాత్రమే ఎరువులను అందించాలని తెలియజేశారు. ఎరువుల కొనుగోలు సమయంలో రైతులకు ఆధార్ ధృవీకరణ (బయోమెట్రిక్/ఓటీపీ) తప్పనిసరిగా చేయాలన్నారు.రైతుల సౌకర్యార్థం ప్రతి దుకాణం ముందు ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను, వాటి ధరల పట్టికను (విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు) స్పష్టంగా ప్రదర్శించాలనీ ఆదేశించారు. ఎరువుల డీలర్లు అందరూ ఈ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ విక్రయాలు జరపాలని, స్టాక్ బ్లాక్ చేయడం,నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఓ ఆనంద్ లోకదళ్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో విత్తనాలు, ఎరువుల దుకాణాల డీలర్లు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బక్రీద్ ను పవిత్రంగా పాటించాలి

## ఖతీబ్ అబ్దుల్ మజీద్ ఆరిఫ్

**విలేకరులతో మాట్లాడుతున్న**

**వైస్ చైర్మన్ ఏపీ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం**



**చాగలమర్రి , 25( ప్రజాజ్యోతి న్యూస్) ;** బక్రీద్ పండుగను పవిత్రంగా పాటిస్తూ శాంతి యుతంగా జరుపుకోవాలని ఆం ధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ ఖతీబ్ అబ్దుల్ మజీద్ ఆరిఫ్ తెలి పారు. సోమవారం చాగల మర్రిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బక్రీదు పండుగ అనేది త్యాగం సమర్పణ కలిగి ఇతరులకు దేవుని ప్రేమను కనుపరచాలన్నారు. బక్రీదు పండుగ సందర్భంగా ఆవులను బలి ఇవ్వకూడదన్నారు. దానికి ప్రత్యామ్నాయంగా గొర్రె , మేక, తదితర చిన్న జంతువులను ఖుర్బాని ఇవ్వాలన్నారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితుల్లో హిందూ ముస్లిం అన్యోన్యతను దెబ్బ తినకుండా పరస్పర గౌరవంతో పొరుగు వారి భావాలను గౌరవించాలన్నారు. ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని విజ్ఞప్తిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాలని తాము కూడా మద్దతు తెలియజేస్తున్నామన్నారు. దేశంలో ఐక్యత, జాతీయ సమగ్రత బలోపేతం చేయడానికి సమిష్టి కృషి అవసరం అన్నారు. దైవ భీతి, విధేయత, శాంతి స్థాపన కుర్బానీ యొక్క అసలు ఉద్దేశం అన్నారు. ఇబ్రహీం తన కుమారుని దేవునికి కుర్బానీ ఇవ్వడానికి వెనుకాడ లేదని ఇబ్రహీం యొక్క విధేయతను మెచ్చి యెహోవా దేవుడే కుర్బానీ పొట్టేలుగా వచ్చి త్యాగం చేశాడన్నారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయం





ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

మురుమూరులో జన భాగీదారీ అభియాన్ కార్యక్రమం

200 మంది ఉపాధి కూలీలకు చల్లని మజ్జిగ పంపిణీ

**ఎటపాక, మే 25 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ఆరోగ్య సంరక్షణ , విద్య , ఆర్థిక చేయూత , జీవనోపాధి రంగాలలో ప్రజలకు సేవలను అందించడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించి తొలగించడమే జన భాగీదారీ అభియాన్ అవగాహన కార్యక్రమం యొక్క లక్ష్యమని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పేర్కొన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన భాగీదారీ అభియాన్ కార్యక్రమాన్ని ఎటపాక మండల పరిధిలోని మురుమూరు గ్రామంలో సోమవారం నాడు మండల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లోని జనాభాకు సైతం అవసరమైన ప్రభుత్వ సేవలు , ప్రయోజనాలు , ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయమని తెలిపారు. ఈ సేవలలో భాగంగా ఆధార్ కార్డు , రేషన్ కార్డు , కుల , జనన , మరణ ధ్రువీకరణ పత్రాలు అందేలా చూడటం , ప్రభుత్వ ప్రయోజనాలు ఎలాంటి ఆలస్యం లేదా అడ్డంకులు లేకుండా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం ద్వారా గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా 200 మంది ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. జన బాగీదరి కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యదర్శి పద్మావతి , పంచాయతీ కార్యదర్శి సునీల్ , ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ , ఏఎన్ఎంలు , అంగన్వాడి సిబ్బంది , ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో ఘనంగా 'మహానాడు' సన్నాహక సమావేశం




## వర్చువల్ విధానంలో పాల్గొనాలని పిలుపు

**ఆలూరు, హోళగుంద,మే 25, ప్రజా జ్యోతి న్యూస్ -** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'మహానాడు' కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా ఆలూరు నియోజకవర్గంలో సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ నెల 27, 28 తేదీల్లో వర్చువల్ (ఆన్లైన్) విధానంలో జరగనున్న మహానాడు కార్యక్రమంపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక ఆలూరు తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం నియోజకవర్గ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, మాజీ ఇన్చార్జ్ వైకుంఠం శివప్రసాద్, మరియు ఆలూరు నియోజకవర్గ అబ్జర్వర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ రెండు రోజుల పాటు ఆన్లైన్లో జరగబోయే మహానాడు డిజిటల్ సమావేశాల్లో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. వర్చువల్ విధానంలో ఎలా జాయిన్ అవ్వాలి, కార్యక్రమ ప్రాధాన్యత ఏమిటనే విషయాలపై క్షేత్రస్థాయి శ్రేణులకు పూర్తి అవగాహన కల్పించారు. ఆలూరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్చార్జులతో పాటు వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలూరు నియోజకవర్గం నుంచి మహానాడు కార్యక్రమానికి భారీ ఎత్తున డిజిటల్ హాజరు నమోదు చేసి, పార్టీ బలాన్ని చాటిచెప్పాలని ఈ సందర్భంగా ముఖ్య నాయకులు శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సన్నాహక సమావేశంతో ఆలూరు టీడీపీ క్యాంప్ ఆఫీస్ లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, టిడిపి అనుసంధాన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉక్కపోతకు తలుపులు తీశారో దొంగలు పడతారు జాగ్రత్త




ఇళ్ల తలుపులు తెరిచి నిద్రించవద్దు: ప్రజలకు సి.ఐ హెచ్చరిక

జూదం ఆడితే జైలుకే గొల్లప్రోలు లో పిఠాపురం సి.ఐ శ్రీనివాస్ అవగాహన సదస్సు

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు :వేసవి కాలంలో ప్రజలు రాత్రి వేళల్లో ఇళ్ల తలుపులు తెరిచి బయట నిద్రించడం వల్ల చోరీలు, ఆస్తి సంబంధిత నేరాలు పెరిగే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సి.ఐ శ్రీనివాస్ సూచించారు. గొల్లప్రోలు గ్రామంలో సోమవారం ప్రజలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సి.ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, వేసవి ఉక్కపోత కారణంగా చాలామంది ఇళ్లకు తాళాలు వేయకుండా లేదా తలుపులు తెరిచి బయట నిద్రిస్తుంటారని, దీనిని దొంగలు ఆసరాగా చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లకు తగు భద్రతా చర్యలు తీసుకోవాలని, విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు.

**జూదంపై కఠిన చర్యలు..**

గ్రామంలో జూదం (పేకాట) వంటి అక్రమ నిర్వహణను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని సి.ఐ తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో గొల్లప్రోలు ఎస్ఐ నౌడ్ రామకృష్ణ , గ్రామ ప్రజలు, కానిస్టేబుల్ అమ్మిరాజు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ పథకం మూడవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం




**చింతకొమ్మ దిన్నె మే 25 శ్రీరామ్**డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని నిపుణులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు ఆధ్వర్యంలో "స్మార్ట్ కిచెన్ మేనేజ్మెంట్" పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మూడవ బ్యాచ్లో భాగంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని శాస్త్రవేత్త (సామాజిక విజ్ఞానం) డా. యస్. ప్రశాంతి నిర్వహించగా, వైఎస్సార్ కడప జిల్లాలోని వివిధ మండలలో ప్రాంతాల నుంచి వచ్చిన వంటవారు, సహాయకులు మరియు కిచెన్ మేనేజర్లు కలిపి మొత్తం 26 మంది పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం మొదటి రోజు వ్యక్తిగత పరిశుభ్రత, వంటగది పరిశుభ్రత, వంటకు ముందు ముడి పదార్థాలను శుభ్రపరిచే సరైన విధానాలు, అలాగే పోషక విలువలు కోల్పోకుండా కూరగాయలను శాస్త్రీయ పద్ధతుల్లో కట్ చేసే విధానాలపై సవివరంగా అవగాహన కల్పించారు. ఆహార పదార్థాలలోని పోషకాలు కాపాడటంలో పరిశుభ్రత మరియు సరైన వంట విధానాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే శిక్షణలో పాల్గొన్న వారికి ప్రీ-టెస్ట్ నిర్వహించారు. అదనంగా, ముడి పదార్థాల శుభ్రపరిచే విధానం మరియు కూరగాయల కటింగ్పై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించి పాల్గొనేవారికి ప్రాయోగికంగా శిక్షణ అందించారు. ఈ శిక్షణ ద్వారా పాఠశాల విద్యార్థులకు మరింత నాణ్యమైన, సురక్షితమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం అందించేందుకు వంట సిబ్బంది సామర్థ్యాలు మెరుగుపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. వి. శిల్పకళ, డా. టి. మహేష్ బాబు, డా. యస్. మానస, డా. కె. సాయి మహేశ్వరి, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి మరియు రీసెర్చ్ అసిస్టెంట్ ఎం. జాంబవి పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్లు అరెస్ట్

వారి వద్ద నుండి 20,500 రూపాయలు నగదు

స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లోకేష్ కుమార్ వెల్లడి..



**కంబదూరు మే 25: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని కూరాకులపల్లి గ్రామ సమీపంలో ఓ పొలంలో పేకాట ఆడుతున్నట్లు రాబడి సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడి చేసి 18 మంది పేకాట రాయుళ్ల ను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 20,500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్, సోమవారం మీడియాకు తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులను చేపట్టామని ఆయన చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఎక్కడైనా సరే పేకాట, బిల్లాటా, మట్కా, ఆన్లైన్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# హెల్మెట్ లేకుంటే జరిమానా కాదు-హెల్మెట్నే అందించిన ట్రాఫిక్ పోలీసులు

--కల్పనా సెంటర్ వద్ద వినూత్న అవగాహన కార్యక్రమం

--రోడ్డు భద్రతపై వాహనదారులకు ట్రాఫిక్ పోలీసుల సూచనలు



**కాకినాడ జిల్లా మే 25 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి జరిమానాలు విధించడం కాకుండా,కొత్త హెల్మెట్లు కొనిపించి వారి తలపై ధరింపజేస్తూ ట్రాఫిక్ 1 సీఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వినూత్నంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు మంగళవారం కాకినాడ నగరంలోని కల్పనా సెంటర్ వద్ద ట్రాఫిక్-1 పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు."హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే అది మీ ప్రాణాలను కాపాడుతుంది" అనే నినాదంతో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి రూ.1,000 జరిమానా విధించాల్సి ఉన్నప్పటికీ,వారికి కొత్త హెల్మెట్లు కొనిపించి ధరింపజేస్తూ ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ 1 సిఐ ఎన్ రమేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,మైనర్లతో వాహనాలు నడిపించడం, బైక్ స్టంట్లు చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు.అలాగే రెడ్ సిగ్నల్ పడినప్పుడు స్టాప్ లైన్ వెనుక వాహనాలు నిలపాలని సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా ఈ-చలానాలు జారీ అవుతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఎదుట పీఎం రహత్ స్కీమ్పై అవగాహన సదస్సు

-- సిఐ బివిస్ అప్పారావు,ఎస్సై లక్ష్మీకాంతం



**కాకినాడ జిల్లా మే 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం సాయంత్రం పీఎం రహత్ స్కీమ్పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సీఐ బివిస్ అప్పారావు, ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం పాల్గొని స్కీమ్ ప్రయోజనాలపై వివరించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 56 ప్రైవేట్,ప్రభుత్వ ఆసుపత్రుల్లో గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందుతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రతి సెంటర్ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.అలాగే పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కూడా ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రోడ్డు ప్రయాణాల్లో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అధికారులు సూచించారు.

# కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ బి. ఎస్ వి ప్రసాద్** రోడ్డు ప్రమాదాలు బాధితులకు అవగాహన సదస్సు లో అన్నవరం ఎస్సై జి హరిబాబు రోడ్డు ప్రమాద బాధితులకు 1,50,000 విలువచేసే సుమారు 7 రోజులు పాటు ఉచిత వైద్యం అందించేందుకు గాను సెంట్రల్ గవర్నమెంట్ వారు పీఎం రాహత్ స్కీముని ప్రవేశపెట్టినారు ఈ స్కీం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురి అయిన వారికి సుమారు మన జిల్లాలో 56 ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం చేస్తారు దానికిగాను ఎటువంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను గాని లేదా ఈ స్కీముకి కాకినాడ జిల్లా లైజనింగ్ అధికారి అయిన జీవీ రామారావు గారు ఎవశ్రీశ్రీ అశీ 8897198124 వారిని సంప్రదించవలసినదిగా తెలియపరచడమైనది ఈ యొక్క ట్రీట్మెంట్ చేయించుకొనుట కొరకు ఎటువంటి పత్రాలు అవసరంలేదు సదరు విషయాన్ని ఫ్లెక్సీ బోర్డుల ద్వారా ప్రజలకు అవగాహన కొరకు శ్రీ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ గారు ఏర్పాటు చేయించినారు. అందులో భాగంగా ఈరోజు అన్నవరంలో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అన్నవరం పోలీస్ డిపార్ట్మెంట్ ఎంతో చక్కగా నిర్వహించడం అయినది

# జన్ భగీదారి కార్యక్రమం విజయవంతం





**కూనవరం, మే 25 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించిన "జన్ భగీదారి -- సబ్ సే దూర్, సబ్ సే పెహలే" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.బీజేపీ మండల అధ్యక్షుడు కరక పవన్ కుమార్, టీడీపీ నాయకులు కరక సాంబయ్య, మాజీ సర్పంచ్ నూపా వెంకన్న బాబు, గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ కరెంట్ కోతలతో గొల్లప్రోలు ప్రజలు ఇక్కట్లు

**ఫలితం ఇవ్వని ఈఈ పర్యటన**

**పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు**





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణ,మండల పరిధిలో గడిచిన కొంతకాలంగా లో వోల్టేజ్, కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.తరచూ వంతుల వారీగా గంటల కొద్దీ కరెంటు తీసివేయడం,విద్యుత్ సరఫరాలో లో వోల్టేజ్ సమస్యలు తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.ఒకవైపు ఎండల తీవ్రత,మరోవైపు లో వోల్టేజ్ కారణంగా ఏసిలు పని చేయకపోవడం,ఫ్యాన్లు తిరగకపోవడంతో శరీరం మంట పుట్టి ఉక్క పోతకు గురై ప్రజలు అల్లాడిపోతున్నారు.ఉష్ణోగ్రతలో తారస్థాయికి చేరడంతో వృద్ధుల పరిస్థితి మరి దయనీయంగా మారడంతో నరకయాతన అనుభవిస్తున్నారు.లో వోల్టేజ్ సమస్యలను సవరించి సక్రమంగా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం చేస్తున్నారు.రాత్రి పగలు తేడా లేకుండా కరెంట్ కోత ఎందుకు విధిస్తున్నారో,లో వోల్టేజ్ సమస్య ఏ విధంగా తలెత్తుతుందో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతు న్నారు.విద్యుత్ సరఫలయలో ఏర్పడుతున్న అంతరాయం,లో వోల్టేజ్ ఏర్పడడానికి కారణాలను తెలుసుకునేందుకు ఫోన్‌లు చేస్తుంటే విద్యుత్ శాఖ అధికారులు,సబ్ స్టేషన్ సిబ్బంది లిఫ్ట్ చేయకపోవడంపై వినియోగదారులు మండిపడుతున్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుంది తెలుసుకునేందుకు,లో వోల్టేజ్ సమస్యలు వివరించేందుకు విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫోన్ చేసినా పట్టించుకోవడంలేదని కనీసం ఫోన్ ఎత్తి సమాధానం చెప్పడం లేదని వాపోతున్నారు.అధికారుల తీరును నిరసిస్తూ విసుగు పోయిన స్థానికులు వారం రోజుల క్రితం గొల్లప్రోల సబ్ స్టేషన్ కు చేరుకొని ఆందోళనకు సైతం దిగారు.నివాస గృహాలకు,ప్రభుత్వ కార్యాలయాలకు కోత విధిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు పరిశ్రమలకు,వ్యాపార సంస్థలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజల ఆందోళన నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం,లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు పెద్దాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ ఇటీవల గొల్లప్రోలు పట్టణ,మండల పరిధిలో పర్యటించిన పరిష్కారం కనిపించకపోగా మరింత ఎక్కువైందన్న విమర్శలు స్థానికుల నుండి వినిపిస్తున్నాయి.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజవర్గంలో తలెత్తిన విద్యుత్ కోతలు, లో వోల్టేజ్ సమస్యల పై జిల్లా ఉన్నత అధికారులు దృష్టి సారించి పరిస్థితిని చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల అక్రమాలకు నిరసనగా జడ్పి.టి.సి ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ బండలతో అనంతగిరి మండల కేంద్రంలో నిరసన. ధర్నా చేపట్టినలబ్ధిదారులు

**గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్.**



**అంతగిరి మండలం. మే 25.** ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ **శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. అనంతగిరి. కొత్తవలస బొర్రా జంక్షన్. తదితర గ్రామాల గ్యాస్ లబ్ధిదారులకు నెలరోజుల నుండి లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ ద్వారా సరఫరా చేయు గ్యాస్ అందకపోవడంతో సోమవారం నాడు మండల కేంద్రమైన అనంతగిరి ప్రధాన రహదారి వద్ద మండల జడ్పి.టి.సి గంగరాజు ఆధ్వర్యంలో లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వైఖరి.అక్రమాలకు నిరసనగా లబ్ధిదారులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. లబ్ధిదారులు గ్యాస్ బుక్ చేసుకున్నట్లు ఓ.టినెంబర్లు వచ్చిన ఓ.టి నెంబర్ల లబ్ధిదారులకు గ్యాస్ సరఫరా చేయకుండ అధిక ధరలకు అరకు తీసుకొని వెళ్లి గ్యాస్ బండలు బ్లాక్ లో అమ్మకాలు జరుపుతున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి మండలంలో అనేకమంది లబ్ధిదారులకు నెలరోజులు నుంచి గ్యాస్సరఫరా చేయడం లేదని లబ్ధిదారుల నుండి ఓ.టి.పి నెంబర్లు చెప్పించు కుని రెండు రోజుల్లో సరఫరా చేస్తామని చెప్పి లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారని జడ్పి.టి.సి ఆరోపించారు. మోసపోయిన వారిలో అనంతగిరి గ్రామస్తులు షావుకారి తిరుపతి. జోగారావు ఉన్నారని గుర్తు చేశారు. వీ రోజుకు రెండు మూడు వాహనాలు గ్యాస్ బండల లోడ్లతో అరకు వెళ్లడం కనిపిస్తాయని. కానీ అనంతగిరి వాసులకు గ్యాస్ ఇవ్వకుండా మోసగించడం ఎంతవరకు సమంజసమని జడ్పిటిసి ప్రశ్నిస్తున్నారు. లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పై సివిల్ సప్లైఅధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ధర్నా కార్యక్రమంలో లబ్ధిదారులు మన్న వీరస్వామి. దిసరి లక్ష్మణరావు. పాంగి బాబి.పాంగి భీమన్న. మోషే రంజిత్. మాజీ వైస్ సర్పంచ్ అర్జున్. స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం..గిరిజనుల జలగోస!

**పది రోజులుగా చేతిపంపునకు రాని మోక్షం**

**ఎండ తీవ్రతకు తోడైన నీటి కష్టాలు..**

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**



**ఎటపాక, మే 24 (ప్రజాజ్యోతి):** ఒకవైపు భానుడి భగభగలకు జనాలు అల్లాడిపోతుంటే.. మరోవైపు గుక్కెడు తాగునీటి కోసం గిరిజనులు విలవి ల్లాడుతున్నారు. మండే వేసవిలో కనీసం తాగడానికి నీరు కూడా దొరకని దుస్థితిని పోలవరం జిల్లా ఎటపాక మండలం అచ్చుతాపురంలోని ఓ గిరిజన గ్రామం (గుంపు) ఎదుర్కొంటోంది. గ్రామంలో ఉన్న ఏకైక చేతిపంపు ఇటీవల మరమ్మతులకు గురైంది. పది రోజులు గడుస్తున్నా అధికారులు గానీ, పంచాయతీ సిబ్బంది గానీ దానిని బాగుచేసి వినియోగంలోకి తీసుకురాకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మైళ్ల దూరం వెళ్తేనే గొంతు తడిచే పరిస్థితి!**

చేతిపంపు పాడవడంతో తాగునీటి కోసం గిరిజనులు నానా తంటాలు పడుతున్నారు. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా.. కిలోమీటర్ల దూరంలో ఉన్న వేరే గిరిజన గుంపునకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. వేసవి కాలంలో నీటి అవసరాలు ఎక్కువగా ఉంటాయని, ఈ సమయంలో నీటి కోసం ఇంతలా అలమటించడం దారుణమని స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి..**

ఈ తీవ్రమైన తాగునీటి సమస్యపై స్థానిక పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని బాధితులు వాపోతున్నారు. సమస్యను పరిష్కరించాల్సింది పోయి, రోజులు వెళ్లదీస్తూ కాలయాపన చేస్తున్నారని వారు మండిపడుతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి..**

ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన చేతి పంపునకు మరమ్మతులు చేయించి తమ తాగునీటి కష్టాలను తీర్చాలని అచ్చుతాపురం గిరిజనులు వేడుకుంటున్నారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

**--సాంకేతిక ఆధారాలతో కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులు**

**--అక్రమ సంబంధం నేపథ్యంగా హత్య**

**-- సీఐ ఎం నాగ దుర్గారావు వెల్లడి**



**కాకినాడ జిల్లా మే 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.వార్ఫ్ రోడ్‌లో టిబి ఆస్పత్రి ఎదురుగా ఈ నెల 20న జరిగిన హత్య ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సిఐ ఎం నాగ దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ బస్టాండ్ ప్రాంతానికి చెందిన కర్రి చందు(39) అనే వ్యక్తి జువెనైల్ తల్లితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానంతో జువెనైల్ మరో ఇద్దరి సహాయంతో దాడికి పాల్పడ్డాడు.రాయితో కొట్టి చంపినట్లు విచారణలో తేలింది.ఈ కేసులో జువెనైల్‌తో పాటు ప్రేజర్‌పేటకు చెందిన బర్నికల లక్ష్మణరావు అలియాస్ లక్ష్మణ్ అలియాస్ (కడపోడు)(24), వెంకటేశ్వర కాలనీకి చెందిన పంతాడి లక్ష్మణ్(24)లను పోలీసులు అరెస్ట్ చేశారు.అనంతరం నిందితులను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి,సాంకేతిక ఆధారాలు,డాగ్ స్క్వాడ్,క్లూస్ టీం సహాయంతో కేసును ఛేదించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును త్వరగా ఛేదించిన వన్‌టౌన్ సిఐ ఎం నాగ దుర్గారావు మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలి - దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు



**దువ్వూరు, మే25 (ప్రజా జ్యోతి) బక్రీద్ పండుగను** శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు తెలిపారు.మే 28 వ తేదీన జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ముస్లిం మత పెద్దలతో పోలీస్ స్టేషన్ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణం లో జరుగుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అన్ని మతాలకు సంబంధించి ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలన్నారు.ఎలాంటి మతపరమైన, సున్నితమైన అంశాలను సూక్ష్మ దృష్టిలో చూడకుండా.. అన్ని మతాలప్రజలుసహనం, సంయమనంతోసంతోషంగా...సాంప్రదాయాలను గౌరవించుకుంటూ బక్రీద్ పండుగ ను నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం అతి వేగవంతంగా తప్పుడు సమాచారం సోషల్ మీడియా ద్వారా.. స్ప్రెడ్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్న యువతను కూడా కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే.. అన్ని మతాల చెందిన యువకులకు బక్రీద్ పండుగ నిర్వహణ, సంప్రదాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భూషణం మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## దొడ్డిపట్ల నాగరత్నం కుటుంబాన్ని పరామర్శించిన ముదునూరి



**కాకినాడ జిల్లా మే 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ఽప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో దొడ్డిపట్ల ప్రకాష్ రావు భార్య నాగరత్నం ఇటీవల కాలంలో అకాల మరణం చెందినారు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి పలికి నాగరత్నం పవిత్ర ఆత్మకు చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఽ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఽ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు ,కోలా తాతబాబు ,దొడ్డిపట్ల కృష్ణ ,దాడి పుత్రయ్య ,సిద్ధ బాబ్జి ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిన్నూరులో నేడు ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన సభ.

పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మే 25. ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు మండల స్థాయిలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు జిన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు అభినందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని యుటి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం వి రాజశేఖర్, అధ్యక్ష కార్యదర్శులు కె. నాగరాజు, కె. పెద్దిరాజు తెలిపారు. ఈ అభినందన సభకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి గోపీమూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ వి వి యల్ నారాయణ, ఉప విద్యాశాఖాధికారి డి . మురళి సత్యనారాయణ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి ఎస్ విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి పి క్రాంతికుమార్ తదితర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మండల స్థాయిలో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు అధికాసంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని వారు కోరారు.

# పెనమలూరు నియోజకవర్గ అబ్జర్వర్ గా రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఎరుబోతు రమణారావు

- మహానాడు కార్యక్రమం నిర్వహణకు క్లస్టర్ స్థాయి సమావేశం
- మహానాడు వేడుకకు పార్టీ శ్రేణులంతా సమష్టి భావంతో ముందుకు సాగాలు
- కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయాలి : ఎరుబోతు రమణారావు




**పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పెనమలూరు నియోజకవర్గ అబ్జర్వర్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు నియమితులయ్యారు. ఈ మేరకు పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో క్లస్టర్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఛైర్మన్ ఎరుబోతు రమణారావు క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొని మహానాడు కార్యక్రమం నిర్వహణకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మహానాడు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వేడుకకు పార్టీ శ్రేణులందరూ సమిష్టి భావంతో ముందుకు సాగి మహానాడు కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ ప్రతి క్లస్టర్ స్థాయిలో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన క్లస్టర్ ఇన్‌చార్జులు, నాయకులు పాల్గొన్నారు

## ఏలేశ్వరంలో దివంగత బొదిరెడ్డి సూర్యారావు వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

-బొదిరెడ్డి గోపి యువసేన ఆధ్వర్యంలో కార్యక్రమాలు
-- ముఖ్య అతిథులగా జ్యోతుల పెదబాబు,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి




**కాకినాడ జిల్లా మే 25 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం పట్టణంలో దివంగత బొదిరెడ్డి సూర్యారావు 13వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు,యువ నాయకుడు బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గోపి యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు బాలింతలు,రోగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బొదిరెడ్డి గోపి మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ బొదిరెడ్డి సూర్యారావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మృతదేహాల భద్రపాటుకు ఉపయోగపడే సుమారు రూ. 50 వేల విలువైన ఫ్రీజర్‌ను ఏలేశ్వరం స్మశాన వాటికకు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దనేకుల భద్రం,వాగు రాజేష్, అనంతారపు రాజు,ఎండగుడి నాగబాబు,మామిడి లలిత,పతివాడ అఖిలేష్,కిలారి రామచంద్రరావు,జిత్తుక శ్రీను, శంఖాని బాబ్జి,రాతిక్రింది సతీష్,గొల్లపూడి త్రిమూర్తులు,కరోతు గాంధీ,బుర్ల అప్పలరాజు,సుంకర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బహీనపడుతున్న నాలుగో స్తంభం




**నంద్యాల:మే=25 ప్రజాజ్యోతి** వాస్తవం సార్ ఏనాడు ఐతే మీడియా స్వచ్ఛందంగా అనగా రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం మానేసి స్వతంత్రంగా జనం కోసం పనిచేస్తారో అప్పుడు నాలుగో స్తంభం నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు అని నా అభిప్రాయం ఇక్కడ ఇంకొక విషయం తేటతెల్లమవుతుంది ప్రభుత్వానికి అనుకూలంగా పని చేసే పత్రికలు ఉన్నంతకాలం పరిస్థితి ఇలాగే ఉంటుంది ఇన్విస్టిగేటివ్ జర్నలిజం చేస్తే అప్పుడు ప్రభుత్వాలు అయినా భయపడతాయి

## గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తున్న కైగాల శ్రీనివాసరావు



**తాళ్లపూడి, మే 25, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పరిసరాల పరిశుభ్రత ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూవీధులు, డ్రైనేజీలు శుభ్రం చేయిస్తున్నారు. ఆస్ఫూర్తిని అందిపుచ్చుకుని వేగేశ్వరపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న టిడిపి సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాసరావు నా గ్రామం - నా బాధ్యతగా అంటూ ఉదయాన్నే వీధుల్లోకి వచ్చి పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఎక్కడ చెత్త కనిపించినా క్షణాల్లో తొలగించే ఏర్పాట్లను చేస్తున్నారు. వర్షాకాలంలో నీరు నిలవఉండకుండా శాశ్వత పరిష్కారంగా, గ్రామంలో ఉన్న డ్రైనేజీలు శుభ్రపరుస్తూ అవసరమైన చోట 10 అడుగుల వెడల్పుతో కాలేజీ దగ్గర నుండి పంట పొలాల వరకు నీరు నిల్వ ఉండకుండా తవ్వించారు. రోడ్ల మీదకు నీరు చేరకుండా గ్రామంలో మొత్తం 16 కల్వర్టు లు నిర్మించడంజరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఏరియాలో డ్రైనేజీల్లో పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించి, దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎస్సీ ఏరియాలో ఎప్పుడూ లేని విధంగా వీధులను , డ్రైనేజీలను శుభ్రపరచడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలోనే ఎమ్మెల్యే వేగేశ్వరపురం గ్రామాన్ని సందర్శించారు. పరిసరాల పరిశుభ్రతను పకడ్బందీగా అమలు చేస్తూ వీధులు, డ్రైనేజీలు శుభ్రంగా ఉన్నాయా అంటూ గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు

## గొల్లప్రోలులో గంజాయి కేసు ముద్దాయి అరెస్ట్



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గంజాయి కేసులో గత కొంతకాలంగా పరారీలో ఉన్న ముద్దాయిని గొల్లప్రోలు పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పిఠాపురం టౌన్ మేదర వీధికి చెందిన పిల్లి వినోద్ కుమార్ అలియాస్ వినోద్ (23) పై గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో గంజాయి కలిగి ఉన్నారనే ఆరోపణలపై గతంలో కేసు నమోదైంది. ఈ కేసులో నిందితుడు అప్పటినుంచి పరారీలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో, నిందితుడి కదలికలపై పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌కు నమ్మదగిన సమాచారం అందింది. ఆయన ఆదేశాల మేరకు గొల్లప్రోలు సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి సోమవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో గొల్లప్రోలు" జంక్షన్ వద్ద నిఘా పెట్టారు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న పిల్లి వినోద్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం పిఠాపురంలోని గౌరవ జె.ఎఫ్.సి.ఎమ్ కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

## ఆత్మహత్యాయత్నం నుంచి ప్రేమికులను రక్షించిన శక్తి టీమ్

- శక్తి టీమ్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**పాలకొండ మండలానికి చెందిన పి.లావణ్య,బి.గణేష్ గత నాలుగు నెలలుగా పరస్పరం ప్రేమించుకుంటున్నారు. కుటుంబ సభ్యులు వారి వివాహానికి అంగీకరించకపోవడంతో ఈ నెల 19వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయారు. అనంతరం వారి వద్ద ఉన్న డబ్బులు అయిపోవడంతో పాటు భవిష్యత్తుపై ఆందోళనకు గురై తీవ్ర మనస్తాపంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆమదాల వలస బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న రైల్వే పట్టాల వద్ద ఆత్మహత్యకు యత్నిస్తున్న సమయంలో విధుల్లో ఉన్న శక్తి టీమ్--2 ఇన్‌చార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ ధనలక్ష్మి వారిని గమనించి వెంటనే అప్రమత్తమై రక్షించారు. వారిద్దరిని ప్రశ్నించి పూర్తి వివరాలు సేకరించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఆమదాల వలస పోలీసులకు, పాలకొండ ఎస్ఐకు సమాచారం అందించారు. అనంతరం యువ జంటను పాలకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ అభినందన: సమయస్ఫూర్తితో స్పందించి ఇద్దరి ప్రాణాలను కాపాడిన శక్తి టీమ్ సిబ్బందిని జిల్లా ఎస్పి కేవీ మహేశ్వర రెడ్డి అభినందించారు. యువతకు నిత్య జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా క్షణకావేశంలో ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## పర్యాటక హబ్‌గా సూర్యలంక.. అభివృద్ధి పనులపై కలెక్టర్ ఫోకస్



**బాపట్ల మే 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సముద్ర తీర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, సూర్యలంక బీచ్‌ను ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దే పనులు వేగంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. సోమవారం సూర్యలంక బీచ్‌ను సందర్శించిన కలెక్టర్, స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. బీచ్ ప్రాంతంలో నిర్మిస్తున్న పర్యాటక సదుపాయాలు, అందుబాటులోకి తీసుకొస్తున్న మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూర్యలంకకు ప్రతి సంవత్సరం పెరుగుతున్న పర్యాటక రద్దీని దృష్టిలో పెట్టుకుని పనులు చేపడుతున్నామన్నారు. పర్యాటకులు బీచ్‌కు వచ్చినప్పుడు పరిశుభ్రమైన వాతావరణం, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో పూర్తి చేయాలని స్పష్టం చేసిన కలెక్టర్, సూర్యలంక బీచ్‌ను రాష్ట్ర స్థాయి ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ తనిఖీలో జిల్లా ఇన్‌చార్జి టూరిజం అధికారి ఆనంద్ సత్యపాల్, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## చినజగ్గంపేటలో తీవ్ర విషాదం: ఎండదెబ్బకు వృద్ధుడు మృతి.



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** చినజగ్గంపేట గ్రామంలో సోమవారం ఎండ తీవ్రత తట్టుకోలేక ఒక వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... చినజగ్గంపేట గ్రామానికి చెందిన గోవిందలపూడి ఆచార్యులు (85) గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సోమవారం ఎండ తీవ్రత మరీ ఎక్కువగా ఉండటంతో ఆయన ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనకు ప్రథమ చికిత్స అందించారు. అయినప్పటికీ పరిస్థితి మెరుగుపడలేదు. రాత్రి సుమారు 12 గంటల సమయంలో ఆచార్యులు ఆరోగ్యం మరింత వికటించడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలను వృద్ధాప్య భారంతో తట్టుకోలేకపోవడం వల్లే ఆయన మృతి చెందినట్లు బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆచార్యులు మరణంతో చినజగ్గంపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## కంబదూరు లో మహానాడు కార్యక్రమానికి స్థల పరిశీలన చేసిన టిడిపి నాయకులు..





**కంబదూరు, మే 25:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలో ఈనెల 27, 28 తేదీలలో వర్చువల్ విధానంలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ (మహానాడు) కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా స్థల పరిశీలన చేపట్టారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆదేశాల మేరకు కంబదూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, ఆధ్వర్యంలో ఎస్ ఎల్ ఆర్ కళ్యాణ మండపం లో మాజీ జెడ్పి విపక్షనేత రామ్మోహన్ చౌదరి, తో పాటు మండల టిడిపి నాయకులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గాజుల మారుతి, మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా భాష, డీలర్ల అధ్యక్షుడు రఫీ, ములకనూరు క్లస్టర్ ఇంచార్జ్ తిమ్మరాయుడు, రాళ్లపల్లి రామకృష్ణ, ముత్యాలప్ప, గ్రామ కమిటీ కార్యదర్శి మహబూబ్ పీరా ప్రసన్న, హనుమంతరాయుడు, సన్న, ములకనూరు డీలర్ తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# అత్యున్నత ప్రమాణాలతో కూడిక విద్యను అందించడమే ధ్యేయం

- కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- ప్రభుత పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ
- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం తోలాపి గ్రామంలో జెడ్పీ.హెచ్.ఎస్ అలైన ఉమాదేవి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బడి పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో నేరుగా విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల పై అవగాహన కల్పించి , పాఠశాలలో అందించే నాణ్యమైన విద్య గురించి తెలియజేశారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులతో పాటు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్య దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాల వైపు ఆసక్తి కనబరచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా తోలాపి ఉన్నత పాఠశాల పదవ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించడం పట్ల ప్రధాన ఉపాధ్యాయుడిని ఉపాధ్యాయుడిని మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

**పాఠశాలకు నిధులు మంజూరు :**

తోలాపి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగు దొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎస్.ఎస్. ఏ ఏ.పి.సి వేణుగోపాల రావుకు రవికుమార్ ఫోన్ లో.ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న భవనాల మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పి.ఆర్. ఏ.ఈ దయాసాగర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వాగ్దేవి, పట్నాన రాజారావు,క్లస్టర్ హెచ్.ఎం పి సూర్యారావు ,పంచాయతీ కార్యదర్శి వడగా జనార్ధన స్థానిక నాయకులు పొన్నాడ రామారావు ,దుంపల సత్యం ,పి అప్పలనాయుడు ,పి గంగాధర్ ,పి రమణమూర్తి ,పి శ్రీనివాస రావు ,ఉపాధ్యాయులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంబదూరు మండల ప్రజలకు ముఖ్య సమాచారం..

**కంబదూరు మే 25:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అప్పటి నుండి అధికారులు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి తలుపులు తట్టి కుల గణన నిర్వహిస్తున్నారు.ఒకవేళ ఇంకా ఎవరైనా కుల గణన చేయించుకోకపోతే ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉన్నందున తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బాలకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి ఉండటం వల్ల నమోదు కాకపోయిన కుటుంబాలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే మీ గ్రామానికి వచ్చిన అధికారులను సంప్రదించి జనాభా వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా కుల గణనకు సంబంధించిన వివరాల కోసం కాల్ సెంటర్ నంబర్ 8185856114 ను సంప్రదించాలని తెలిపారు.

## వర్చువల్ మహానాడు ను విజయవంతం చేయండి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్



**తాళ్లపూడి, మే 25, ప్రజాజ్యోతి న్యూస్** తెలుగుదేశం పార్టీ ఈనెల 27, 28 తేదీల్లో వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడు ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు తాళ్ల పూడి మండలం అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు ను పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు వర్చువల్ విధానంలో మహానాడు వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తాళ్లపూడి మండలంలో సాయి తేజ థియేటర్ మరియు బల్లిపాడు లోని కాకర్ల కల్యాణ మండపంలో స్క్రీన్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కాబట్టి పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానాడు వేడుకలు తిలకించేందుకు ప్రజలు, అభిమానులను కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చొరవ తీసుకునిమహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు

## రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు కు ఘన సత్కారం

- పెనమలూరు నియోజకవర్గ అబ్జర్వర్ గా నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే బోండా ఉమా





**విజయవాడ, ప్రజాజ్యోతి న్యూస్:** పెనమలూరు నియోజక వర్గ అబ్జర్వర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు నియమితుల య్యారు. ఈ సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు తన ఛాంబర్ వద్ద రమణారావును కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పునరావృత అర్జీలకు తావులేకుండా చర్యలు తీసుకోండి

- జిల్లా ఎస్పీ



**బాపట్ల మే 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ సూచించారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన 59 మంది తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, వ్యక్తిగత తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా నమోదయ్యాయి. బాధితుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, చట్టపరమైన విచారణ జరిపి వేగంగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అర్జీలు పదేపదే రావడం పోలీస్ వ్యవస్థపై ప్రభావం చూపుతుందని, ప్రతి కేసును సీరియస్‌గా తీసుకుని శాశ్వత పరిష్కార దిశగా పని చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి నమ్మకాన్ని పెంచేలా వ్యవహరించాలని అధికారులకు తెలిపారు.కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం



**బాపట్ల మే 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో గ్లోరియా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలు, సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అర్జీని పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ మహానాడుకు బాపట్లలో ఘన ఏర్పాట్లు

ప్రతి క్లస్టర్‌లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు

-- టిడిపి శ్రేణులకు ప్రత్యేక వసతులు



**బాపట్ల మే 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహానాడు ఈసారి ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఇంధన పొదుపు కార్యక్రమాల్లో భాగంగా ఈ ఏడాది మహానాడును డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నట్లు సమావేశంలో వివరించారు. కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గకుండా ప్రతి క్లస్టర్ కేంద్రంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి మహానాడు ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గత మహానాడులను తలపించేలా కార్యక్రమాలను నిర్వహించాలని, హాజరయ్యే పార్టీ శ్రేణులకు ప్రత్యేక భోజన వసతులు, చల్లని మజ్జిగ, తాగునీరు అందుబాటులో ఉంచాలని నాయకులకు సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని షెడ్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు.మహానాడును క్రమశిక్షణతో నిర్వహించి బాపట్ల నియోజకవర్గం పార్టీ బలాన్ని రాష్ట్రానికి చాటాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు.

## వెంకటాపురం గ్రామస్తుల కష్టాలు తీర్చండి.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు

సిరిపురం తెజేశ్వరరావు.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం నియోజకవర్గం వెంకటాపురం గ్రామస్థుల కష్టాలు తీర్చండి: రైల్వే డీఆర్ఎంకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు వినతి నౌపడ-గుణుపూర్ రైల్వే లైన్‌లోని రైల్వే గేట్ నంబర్ 19 మూసివేతతో పాతపట్నం నియోజక వర్గం వెంకటాపురం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు/విశాఖపట్నం డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డి ఆర్ ఎంకు బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం వెంకటాపురం గ్రామస్థులు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి అన్నెపు ఉమామహేశ్వరరావుల తరపున ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. రైల్వే అధికారులు గేట్ నంబర్ 19ను మూసివేయడంతో, గ్రామస్థులు ప్రత్యామ్నాయంగా 300 మీటర్ల దూరంలో ఉన్న గేట్ నంబర్ 20 వద్ద గల లిమిటెడ్ హైట్ సబ్‌వే యల్ హెచ్ యస్ /అండర్‌పాస్‌ను ఆశ్రయించాల్సి వస్తోందని తేజేశ్వరరావు లేఖలో పేర్కొన్నారు. అయితే, వెంకటాపురం గ్రామం నుండి ఈ అండర్‌పాస్‌కు సరైన, సౌకర్యవంతమైన కనెక్టివిటీ లేదా అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో విద్యార్థులు, రైతులు, వృద్ధులు మరియు రోజువారీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. దీనివల్ల పాఠశాలలు, వ్యవసాయ భూములు, మార్కెట్లు మరియు అత్యవసర సేవలను చేరుకోవడం గ్రామస్తులకు గగనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం గేట్ నంబర్ 18 వద్ద ఉన్న అండర్‌పాస్ మార్గం అత్యంత ఇరుకుగా ఉందని, దీనివల్ల 108 అంబులెన్సులు, ఫైర్ ఇంజన్లు వంటి అత్యవసర వాహనాలు వెళ్లడానికి వీలు పడటం లేదని ఆయన రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇది ప్రజల భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, వెంకటాపురం గ్రామం నుండి గేట్ నంబర్ 20 వద్ద ఉన్న సబ్‌వేకు తక్షణమే సురక్షితమైన, సరైన అప్రోచ్ రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ చర్య ద్వారా గ్రామస్థుల ఇబ్బందులు తొలగి, సురక్షితమైన రవాణా సౌకర్యం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనార్థం ఈ సమస్యను సానుభూతితో పరిశీలించి, వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని రైల్వే డీఆర్ఎంను తేజేశ్వరరావు కోరారు. తేజేశ్వరరావు వినతి పట్ల డీఆర్ఎం సానుకూలంగా స్పందించి.. సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.జిల్లా అధ్యక్షులతో పాటు బీజేపీ నాయకులు విజయానందరెడ్డి ,ప్రకాష్ రెడ్డి చంద్రశేఖర్ నాయుడు, ఉన్నారు.

## మెట్రోకు రీ ఫైనాన్స్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎఖీఈఅ) ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది.ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం

**"రైతు గోస - బీజేపీ భరోసా" యాత్రలో ఎన్. రాంచందర్ రావు ఫైర్.**

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ చేపట్టిన "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్ర నేడు పరిగిలో కొనసాగింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పరిగి వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని (కులకచర్ల కేంద్రం) స్వయంగా సందర్శించింది. అక్కడ ఉన్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకుంది.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో, ఎక్కడైతే కొనుగోళ్లు సజావుగా జరగడం లేదో ఆయా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాం. రెండు నెలల క్రితమే మా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించి, కొనుగోళ్లు సకాలంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.రాష్ట్రంలోని దాదాపు ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. రైతులు గత 10-15 రోజులుగా లారీలు ఎప్పుడు వస్తాయో, తమ ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని వేచిచూస్తున్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనెసంచులు లేక, లారీలు రాక, తూకాలు సకాలంలో కాక రైతాంగం తీవ్ర అల్లాడిపోతోంది. మొదట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. అదే ఉద్దేశంతో ఇవాళ 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్రలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ నాయకుల బృందమంతా సందర్శించాం.

## బిజినెస్

### పెట్రోల్, డీజిల్ ధరలు మరో రూ.20 పెరగనున్నాయా..?



దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పటికే నాలుగుసార్లు పెరిగాయి. ఒక లీటరుపై దాదాపు రూ.7.38 వరకు భారం పడింది. ఈ పెంపు ఇంతటితో ఆగదని సమాచారం. చమురు సంస్థల నష్టాల నేపథ్యంలో ధరలు మరింత పెంచక తప్పదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఇండియన్ ఆయిల్ భారత్ పెట్రోలియం హిందుస్థాన్ పెట్రోలియం లాంటి ప్రభుత్వ రంగ సంస్థల నష్టాలు తాజా పెంపుతో పూర్తిగా భర్తీ కాలేదు. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు, మన రిటైల్ ధరలకు ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేయాలంటే లీటరుపై మరో రూ.20 నుంచి రూ.33 వరకు పెంచాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఒక్కసారిగా అంత భారం మోపడం సాధ్యం కాకపోయినా.. విడతల వారీగా ధరల బాదుడు తప్పదని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు పాల్పడటంతో ఫిబ్రవరి 28 నుంచి అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగాయి. కానీ మనదేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల కారణంగా వరుసగా 74 రోజులపాటు ఇంధన ధరలను పెంచకుండా నిలిపివేశారు. భారత్ తన అవసరాల కోసం 88 శాతం ముడిచమురును దిగుమతి చేసుకుంటుంది. కానీ ధరలను స్థిరంగా ఉంచడంవల్ల మూడు ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలపై ఏకంగా రూ.1.2 లక్షల కోట్లకుపైగా భారం పడింది. ఇప్పుడు ఆ మూడు ఆయిల్ కంపెనీల నష్టాలను పూడ్చేందుకు ధరల పెంపుపై దృష్టిసారించారు. ఇప్పటికే గత పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రోల్ ధరలను పెంచారు. అయితే ఇరాన్, అమెరికా మధ్య చర్చలు సఫలమైతే మన చమురు సంస్థలకు ఊరట కలుగుతుంది. అయినా రవాణా ఖర్చులు, పాత నష్టాలవల్ల ధరల భారం వెంటనే తగ్గే అవకాశం లేదు. ఇటు ప్రజలపై ద్రవ్యోల్బణ భారం పడకుండా అటు చమురు సంస్థలు నష్టపోకుండా చూడటం ఇప్పుడు ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.

### హైదరాబాద్ ఫార్మా కంపెనీ లాభం హైజంప్




ఫార్మాస్యూటికల్స్ రంగ కంపెనీ సాయి పేరెంటరల్స్ గత ఆర్థిక సంవత్సరం(2025--26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు ప్రకటించింది. క్యూ4 (జనవరి--మార్చి)లో నికర లాభం భారీగా జంప్‌చేసి రూ. 13 కోట్లను అధిగమించింది. అంతక్రితం ఏడాది(2024--25) ఇదే కాలంలో కేవలం రూ. 1.6 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 74 కోట్ల నుంచి రూ. 201 కోట్లకు ఎగసింది. నిర్వహణ లాభం(ఇబిటా) రూ. 6 కోట్ల నుంచి రూ. 29 కోట్లకు మెరుగుపడింది. పూర్తి ఏడాదికి నికర లాభం 45 శాతం వృద్ధితో రూ. 14 కోట్లను అధిగమించింది. 2024--25లో రూ. 10 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 159 కోట్ల నుంచి రూ. 381 కోట్లకు జంప్ చేసింది. కన్సాలిడేటెడ్ ఫలితాలివి.

# భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

## యుద్ధ మేఘాలు తొలగుతాయన్న అంచనాలే కారణమా..?

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు తొలగిపోతాయనే అంచనాల మధ్య సూచీలు లాభాల్లో కదలాడాయి. దాంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 1100 పాయింట్ల వరకు పెరిగింది. సెన్సెక్స్ నేటి ట్రేడింగ్‌లో 76,135 వద్ద మొదలైంది. చివరకు 1,073 పాయింట్ల లాభంతో 76,488 వద్ద ముగిసింది. నిఫ్టీ 312 పాయింట్లు ఎగబాకి, 24 వేల పైన స్థిరపడింది. నిఫ్టీ సూచీలో ఐషర్ మోటార్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫైనాన్స్, టీఎంపీవీ, లార్సెన్ షేర్లు రాణించాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్, ఓఎన్‌జీసీ, హిండాల్కో, నెస్లే, బజాజ్ ఆటో స్టాక్స్ నష్టపోయాయి. యుద్ధం ముగించే విషయమై అమెరికా -- ఇరాన్ మధ్య శాంతి చర్చలు ఓ కొలిక్కి వస్తున్నాయనే వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు కాస్త దిగొచ్చాయి. ఒక బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 5.58 శాతం తగ్గి, 97.76 డాలర్లకు వచ్చింది. చమురు ధరలు తగ్గడంతో బ్యాంక్ షేర్లు పెరిగాయి. ఆయిల్ ధరల తగ్గుదల కారణంగా ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుందని, వడ్డీ రేట్లలో స్థిరత్వం వస్తుందని మదుపర్లు భావిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు కూడా నేటి లాభాలకు ఓ కారణంగా చెప్పవచ్చు. అమెరికా-భారత్ మధ్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే



ఖరారవుతుందని ఆశిస్తున్నామని యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించడం కూడా మార్కెట్లకు జోష్‌ను ఇచ్చింది. ఈ క్రమంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ కూడా 35 పైసల మేర కోలుకుంది. ప్రస్తుతం రూపీ వాల్యూ 95.25 వద్ద స్థిరపడింది.

# ఉద్యోగాలపై ఏఐ ప్రభావం..

## యువతకు పిచాయ్ సందేశం!

కృత్రిమ మేధస్సు గురించి ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా యువతలో.. విద్యార్థుల్లో ఏఐ తమ ఉద్యోగాలపై ప్రభావం చూపుతుందేమో అనే భయం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇటీవల 'హార్డ్ ఫోర్క్' అనే పాడ్‌కాస్ట్‌లో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ.. యువతపై తనకు ఎంతో నమ్మకం ఉందని తెలిపారు. ఏఐ వల్ల మార్పులు వచ్చినా, కొత్త తరం ఆ సవాళ్లను స్వీకరించి మంచి భవిష్యత్తును నిర్మిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే పట్టభద్రుల సభలో పిచాయ్ ప్రసంగించబోతున్నారు. ఈ సందర్భంగా.. పాడ్‌కాస్ట్ హోస్ట్ ఏఐ గురించి మాట్లాడితే.. విద్యార్థులు విమర్శిస్తే, ఏమని జవాబిస్తారు? అని సరదాగా ప్రశ్నించారు. 'ప్రతి తరం సవాళ్లను ఎదుర్కొని ముందుకు సాగింది. ఈ తరం కూడా అలాగే సవాళ్లను అధిగమించి మంచి ప్రపంచాన్ని నిర్మిస్తుంది' అని పిచాయ్ సమాధానం ఇచ్చారు. యువత, విద్యార్థులు ఏఐ ప్రభావాన్ని మాత్రమే అనుభవించరు. భవిష్యత్తులో ఏఐ అభివృద్ధిని ముందుకు నడిపించే ప్రధాన శక్తిగా కూడా మారతారు. వీళ్ళే ఏఐ పురోగతికి కారణమవుతారు, దాని ప్రభావాలను కూడా




ఎదుర్కొంటారని పిచాయ్ వెల్లడించారు. యువత కొత్త అవకాశాలను సృష్టించే శక్తి కలిగిన వారని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల చాలా కంపెనీలు.. ఉద్యోగులను తొలగించడానికి ప్రధాన కారణం ఏఐ అని చెబుతున్నారు. దీనివల్ల ఉద్యోగాల భద్రతపై మరింత ఆందోళన పెరిగింది. ముఖ్యంగా కొత్తగా చదువు పూర్తి చేసిన యువతలో నిరుద్యోగం కూడా పెరుగుతోందని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు గురించి భయపడటం సహజమని పిచాయ్ అంగీకరించారు. టెక్నాలజీలో వచ్చే మార్పులు ఎప్పుడూ సమాజంలో భయాన్ని కలిగిస్తాయి. గతంలో వచ్చిన సాధారణ సాంకేతిక మార్పులకు కూడా ప్రజలు భయపడ్డారు. కానీ.. తరువాత అవే అభివృద్ధికి దోహదపడ్డాయని ఆయన గుర్తుచేశారు. ఘాఐను కూడా సరైన విధంగా ఉపయోగిస్తే మానవ సమాజానికి ఉపయోగకరంగా మారుతుందని చెప్పారు. ఏఐ వల్ల జరిగే నష్టాలను మాత్రమే కాకుండా.. ప్రయోజనాలను కూడా ప్రజలకు స్పష్టంగా చూపించాల్సిన బాధ్యత టెక్నాలజీ రంగంపై ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. పరిశ్రమలు, కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి బాధ్యతాయుతంగా ఏఐని అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని పెంచేందుకు ఇంకా చాలా పని చేయాల్సి ఉందని ఆయన అంగీకరించారు.

# ప్లే ఆఫ్స్‌లో నువ్వానేనా..

## రెండోసారి విజేత ఎవరయ్యేను..?

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ లీగ్ దశలో అదరగొట్టిన నాలుగు జట్లు ప్లే ఆఫ్స్ పోరుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఓసారి టైటిల్‌ను కొల్లగొట్టిన నాలుగు జట్లు రెండోసారి విజేతగా నిలిచేందుకు సర్వశక్తులు ఒడ్డనున్నాయి. క్వాలిఫయర్ 1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్.. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగ్గా రాణించిన ఈ నాలుగు జట్లు కీలకమైన నాకౌట్ దశలో గెలుపే లక్ష్యంగా ఆడనున్నాయి. మగళవారం నుంచి నాకౌట్ సమరం మొదలవ్వనుండగా.. ఆర్సీబీ, గుజరాత్, సన్‌రైజర్స్, రాజస్థాన్ బలాబలాలు ఏంటో చూద్దాం.

ఐపీఎల్ -19వ సీజన్ తుది అంకానికి చేరుకుంది. ఉత్కంఠ పోరాటాలు, ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లతో రంజుగా సాగిన లీగ్ దశ ముగియడంతో ప్లే ఆఫ్స్ సందడికి తెరలేవనుంది. గెలిస్తే ముందుకు.. ఓడితే ఇంటికి సూత్రం వర్తించనుండగా టైటిల్‌పై కన్నేసిన నాలుగు జట్లు గెలుపు వ్యూహాల్లో మునిగిపోయాయి. ఒకరిద్దరిపై కాకుండా సమిష్టిగా రాణిస్తేనే రెండోసారి ఛాంపియన్ అయ్యే అవకాశం ఉన్నందున.. ఏ పొరపాటుకు తావివ్వొద్దని ఆర్సీబీ, గుజరాత్, సన్‌రైజర్స్, రాజస్థాన్ భావిస్తున్నాయి.

**బ్యాటుతో కోహ్లీ.. బంతితో భువి**

తొలి టైటిల్ కోసం 18 ఏళ్లు నిరీక్షించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో ట్రోఫీని పట్టేయాలని ఉవ్విళ్లూరుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా 19వ సీజన్‌లో అడుగు పెట్టిన ఆర్సీబీ.. టాపార్డర్ విధ్వంసం, స్వింగ్ కింగ్ భువనేశ్వర్ విజృంభణతో 9 విజయాలతో టాప్‌లో నిలిచింది. ప్రతిసీజన్‌లో కుర్రాడిలా చెలరేగే విరాట్ కోహ్లీ(557 పరుగులు) ఈసారి పరుగుల వరద పారించగా.. మూడో స్థానంలో దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పటిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో బెంగళూరును నిలబెడుతున్నారు. ఓపెనర్‌గా వెంకటేశ్ అయ్యర్ రాణించగా.. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా(73, ముంబై ఇండియన్స్‌పై), టిమ్ డేవిడ్(70, చెన్నై సూపర్ కింగ్స్‌పై )లు ఒకట్రెండు మ్యాచుల్లో మెరిశారు. బౌలింగ్‌లో భువనేశ్వర్ పవర్ ప్లేలో నిప్పులు చెరుగుతున్నాడు. 24 వికెట్లతో పర్పుల్ క్యాప్ రేసులో ముందున్న భువి..



క్వాలిఫయర్ 1లో కీలకం కానున్నాడు. హేజిల్‌వుడ్ సైతం ప్రత్యర్థులను వణికిస్తుండగా.. రసిక్ దార్ సలాం సైతం వికెట్ల వేటతో యశ్ దయాల్ లేని లోటును భర్తీ చేయడం బెంగళూరుకు కలిసొచ్చింది.

**గుజరాత్ బలం వీళ్లే**

అరంగేట్రం సీజన్ 2022లో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ఐపీఎల్ ట్రోఫీని ఒడిసిపట్టిన గుజరాత్ టైటాన్స్(+బయిుతీఫ్ ుఖుఅం) రెండో కప్‌ను తన్నుకుపోవాలనే కసితో ఉంది. ఈసారి కెప్టెన్ శుభ్‌మన్ గిల్(616 పరుగులు) జట్టును ముందుండి నడిపిస్తుండగా.. తమిళ తంబీ సాయి సుదర్శన్(638 పరుగులు) బ్యాటింగ్ యూనిట్‌కు వెన్నెముకలా నిలుస్తున్నాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో ఇద్దరూ ఒకట్రెండు స్థానాల్లో ఉన్నారంటే ఏ స్థాయిలో చెలరేగుతున్నారో అర్థమవుతుంది.

అయితే.. మిడిలార్డర్‌లో బట్లర్ .. సుందర్ మాత్రమే రాణిస్తుండడం గుజరాత్‌ను కొంత కలవరపరుస్తోంది. నిరుడు డ్రగ్స్ తీసుకొని పునరావాస కేంద్రంలో గడిపిన పేసర్ కగిసో రబడ(24 వికెట్లు) ఈసారి బెంబేలెత్తిస్తున్నాడు. సిరాజ్ జతగా కొత్త బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను భయపెడుతున్నాడు. టెస్టు బౌలర్లైన ఈ ఇద్దరూ లైన్ అండ్ లెంగ్త్‌తో బ్యాటర్లను బోల్తా కొట్టిస్తూ గుజరాత్ గెలుపు గుర్రాలుగా అవతరించారు. ఆల్‌రౌండర్‌గా జేసన్ హోల్డర్ నూరుపాళ్లు న్యాయం చేస్తుండగా, మిస్టరీ స్పిన్నర్ రషీద్ ఖాన్ (19 వికెట్లు) మళ్లీ లయ అందుకోవడం గుజరాత్‌కు కొండంత బలం చేకూరింది.

**సన్‌రైజర్స్ కొత్తగా**

గత మూడు సీజన్లలో టాపార్డర్‌నే నమ్ముకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్(ాబఅతీఅంవతీం ఎఎఎముతీఘు) ఈసారి బౌలర్ల ప్రదర్శనతో విజయాలు సాధిస్తోంది. సొంతగడ్డపై వరసగా ఐదు.. మొత్తంగా 9 విజయాలతో అదరగొట్టిన ఆరెంజ్ ఆర్మీకి ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లు విఫలమైనా కోలుకుంటోంది. అందుకు కారణం ఇషాన్ కిషన్(569 పరుగులు), హెన్రిచ్ క్లాసెన్. ఈ ఇద్దరూ మిడిల్ ఓవర్లలో తుఫాన్ ఇన్నింగ్స్‌తో స్కోర్ బోర్డును ఉరికిస్తున్నారు. ఇదివరకులా 300లకు పైగా స్ట్రయిక్ రేటుతో కాకుండా సమయోచితంగా ఆడుతున్న క్లాసెన్ 606 పరుగులతో ఆరెంజ్ క్యాప్ రేసులో నిలిచాడు. ఆఖర్లో సలీల్ అరోరా, నితీశ్ రెడ్డి, స్మరణ్, అనికేత్‌లు దంచికొట్టగల సమర్థులే. బౌలింగ్ దళంలోని కుర్రాళ్లు ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్‌లు అద్భుతంగా రాణిస్తున్నారు. కెప్టెన్ కమిన్స్, ఇషాన్ మలింగలు ఓ చేయి వేస్తుండగా.. స్పిన్నర్ శివాంగ్ పొదుపుగా బౌలింగ్ చేస్తూ పరుగులను నియంత్రిస్తూ విజయాల్లో కీలకం అవుతున్నారు. 2016లో డేవిడ్ వార్నర్ సారథ్యంలో ట్రోఫీని ముద్దాడిన సన్‌రైజర్స్.. కమిన్స్ సారథ్యంలో 2024లో ఫైనల్ చేరినా రన్నరప్‌గా సరిపెట్టుకుంది.

**వైభవ్.. ఆర్చర్**

తొలి సీజన్ ఛాంపియన్ రాజస్థాన్ రాయల్స్ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో విజయంతో ప్లే ఆఫ్స్ బెర్తు పట్టేసింది. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ (583 పరుగులు, 37 బంతుల్లో శతకం) సుడిగాలి ఇన్నింగ్స్‌లతో ప్రత్యర్థులను భయపెట్టింది రాజస్థాన్. ప్రపంచస్థాయి బౌలర్లు బుమ్రా, కమిన్స్, స్టార్క్, హేజిల్‌వుడ్‌లను సైతం అలవోకగా ఎదుర్కొన్నఈ చిచ్చరపిడుగు ఏకంగా 53 సిక్సర్లు బాదడం విశేషం. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ దూకుడు.. ధ్రువ్ జురెల్, ఫెరీరా మెరుపులు తోడవ్వగా జైపూర్ ఫ్రాంచైజీ నాకౌట్ బరిలో నిలిచింది. చావోరేవో పోరులో జోఫ్రా ఆర్చర్ తానొక ఆల్‌రౌండర్ అనిపించుకున్నాడు.

## స్పోర్ట్స్

### టీ20లో 200 కొడుతా వైభవ్ సూర్యవంశీ




**ముంబై:** వైభవ్ సూర్యవంశీభారీ స్టేట్మెంట్ ఇచ్చేశాడు. టీ20ల్లో వ్యక్తిగతంగా 200 పరుగులు సాధించాలనుకుంటున్నట్లు చెప్పాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ విషయాన్ని చెప్పాడు. ఐపీఎల్ 2026లో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న వైభవ్.. అసాధారణ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఐపీఎల్‌లో దాదాపు ప్రతి బౌలర్‌ను వైభవ్ చితకబాదాడు. ఇక టీ20 క్రికెట్ ఫార్మాట్‌లో డబుల్ సెంచరీ కొట్టిన తొలి బ్యాటర్ కావాలనుకుంటున్నట్లు చెప్పాడు. టీ20 క్రికెట్‌లో ఇప్పటి వరకు విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ అత్యధికంగా 175 రన్స్ చేశాడు. ఆర్సీబీ జట్టు తరపున అతను ఆ స్కోర్ చేశాడు. 2013 ఐపీఎల్ సీజన్‌లో పూణె జట్టుపై ఆ వ్యక్తిగత హయ్యెస్ట్ స్కోర్ చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును సూర్యవంశీ బద్దలు చేయాలనుకుంటున్నాడు. చరిత్రాత్మక ఇన్నింగ్స్‌ను టార్గెట్ పెట్టుకున్నట్లు తెలిపాడు. యూట్యూబ్ షో ద స్విచ్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ.. టీ20 క్రికెట్ మ్యాచ్‌లో 200 రన్స్ స్కోర్ చేయాలని ఉందని సూర్యవంశీ తెలిపాడు. గేల్ ఖాతాలో 175 రన్స్ ఉన్నాయని, ఆ మైలురాయిని దాటాలని ఉందా అని అడ్డగా, అవును ఆ రికార్డును బ్రేక్ చేయాలని ఉందన్నాడు. టీ20 మ్యాచ్‌లో 200 రన్స్ స్కోరు చేయనున్నట్లు తెలిపాడు.ఏదైనా మ్యాచ్‌లో 20 ఓవర్లు ఆడగలిగితే, అప్పుడు కచ్చితంగా ఆ రికార్డును బద్దలు కొడుతానన్నాడు.




## ఈ వారం ఓటీటీల్లో ఎంటర్‌టైన్‌మెంట్ జాతర..

**ధనుష్ 'కర' నుంచి సత్య 'జెట్లీ' వరకు భారీ లైనప్!**

సినిమా ప్రేమికులకు ఈ వారం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు పూర్తి స్థాయి వినోదాన్ని అందించేందుకు సిద్ధమయ్యాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్లు, క్రైమ్ థ్రిల్లర్లు, హారర్ కథలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు ఇలా విభిన్న జానర్లతో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. మే 25 నుంచి మే 31 వరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ కానున్న సినిమాలు, సిరీస్‌లు మంచి ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ధనుష్ 'కర'పై భారీ ఆసక్తి

ఈ వారం ప్రేక్షకుల దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తున్న చిత్రం కోలీవుడ్ స్టార్ ధనుష్ నటించిన 'కర'. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో మమితా బైజు కథానాయికగా నటించారు. థియేటర్లలో మిక్స్‌డ్ టాక్ అందుకున్నప్పటికీ ధనుష్ నటనకు మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం మే 28 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

'లీడర్'తో వస్తున్న శరవణన్

ప్రముఖ వ్యాపారవేత్త, నటుడు లెజెండ్ శరవణన్ నటించిన 'లీడర్' కూడా ఈ వారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఆర్ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాయల్ రాజ్‌పుత్, ఆండ్రియా, శ్యామ్, లాల్, బాహుబలి ప్రభాకర్ కీలక పాత్రలు పోషించారు. యాక్షన్ ప్రధానంగా రూపొందిన ఈ చిత్రం మే 29 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రానుంది.

ఓటీటీలోకి వచ్చిన సత్య 'జెట్లీ'

కమెడియన్ సత్య హీరోగా నటించిన తొలి ప్రధాన చిత్రం 'జెట్లీ' ఇప్పటికే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దర్శకుడు రితేష్ రానా తెరకెక్కించిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో వెన్నెల కిశోర్, అజయ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం అందుకోలేకపోయిన ఈ సినిమా ఇప్పుడు జియో హాట్‌స్టార్‌లో కొత్త ప్రేక్షకులను ఆకర్షించేందుకు సిద్ధమైంది.

## నమ్రతా శిరోద్కర్, సితారతో ప్రియాంకా చోప్రా.. ఇంతకీ ఎక్కడ కలిశారో తెలుసా..?



లబాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా ప్రస్తుతం ఎస్ఎస్ రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న వారణాసి సినిమాలో నటిస్తుందని తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్స్‌తో బిజీగా ఉంది. కాగా ప్రియాంకా చోప్రా నమ్రతా శిరోద్కర్, సితారతో కలిసి సందడి చేసింది. ఇంతకీ ఈ ముగ్గురూ కలిసింది ఎక్కడో తెలుసా..? సిటీలో ఉన్న వన్ ఆఫ్ ది హైఎండ్ మల్టీప్లెక్స్ ఏఎంబీ సినిమాస్‌లో. ఈ సందర్భంగా నమ్రతా, సితార, ప్రియాంకా చోప్రా కెమెరాకు ఫోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ప్రియాంకా చోప్రా ఆ తర్వాత ఏఎంబీ సినిమాస్ మేనేజ్ మెంట్, స్టాఫ్‌తో కూడా ఫొటోలు దిగింది. ఏఎంబీ సినిమాస్‌లో సందడి చేసిన విజువల్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. వారణాసి చిత్రంలో మందాకిని పాత్రలో కనిపించబోతుంది ప్రియాంకా చోప్రా. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నవారణాసిలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. వారణాసి మూవీ ఫస్ట్ పార్ట్ 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## స్టార్ హీరోతో ఆగిపోయిన మూవీ.. దెబ్బకు 9 సినిమాల నుంచి అవుట్..



సినీ రంగుల గ్లామర్ ప్రపంచంలో నటిగా ఓ గుర్తింపు తెచ్చుకోవడం అంత సులభమేమి కాదు. ఎన్నో సవాళ్లు.. మరెన్నో అడ్డంకులు దాటుకుని వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న తారలు చాలా మంది ఉన్నారు. అలాగే కెరీర్ మొదట్లోనే ఐరెన్ లెగ్ అనే ట్యాగ్ వచ్చిన హీరోయిన్స్ ఉన్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం తన తలరాతను మార్చుకుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె స్టార్ హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండానే తనదైన ముద్ర వేసింది. కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ కోట్లాది మంది అభిమానుల హృదయాలు గెలుచుకుంది. అయితే కెరీర్ మొదట్లో ఒక స్టార్ హీరోతో సినిమా ఛాన్స్ వచ్చింది. కానీ అనుహ్యంగా ఆ మూవీ మధ్యలోనే ఆగిపోయింది. కట్ చేస్తే.. రాత్రికి రాత్రే ఆమెను 9 సినిమలా నుంచి తీసేశారంటూ ఆవేదన వ్యక్తం చేసింది.ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ విద్యా బాలన్. కొన్ని రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. తన తొలి సినిమా రోజుల్లో తనను అపశకునం అని.. ఐరెన్ లెగ్ అని పిలిచారని.. అప్పట్లో ప్రతి రాత్రి తాను ఏడుస్తూ నిద్రపోయేదాన్ని అని చెప్పుకొచ్చారు. మలయాళీ స్టార్ హీరో మోహన్ లాల్ సరసన చక్రం అనే సినిమాలో తనకు ఛాన్స్ వచ్చిందని తెలిపింది. ఆ సినిమా కోసం దక్షిణాదిలో ఒక యాడ్ షూట్ జరుగుతున్నప్పుడు, తాను అక్కడికి వెళ్ళగా ఆ సినిమా కోసం ఆడిషన్ ఇవ్వమని తనను అడిగారని అన్నారు. హీరో మోహన్ లాల్ కావడంతో తాను వెంటనే ఒప్పుకున్నానని.. ఆడిషన్ అయిన వెంటనే దర్శకుడు తనను కలవాలనుకోవడంతో, తాను తన సోదరి, తల్లితో కలిసి అక్కడికి వెళ్ళానని విద్యా తెలిపింది. "నేను సినిమా మొదలుపెట్టాను, షూటింగ్ బాగా జరిగింది. 15 రోజుల తర్వాత వాళ్ళు నన్ను బొంబాయికి తిరిగి పంపించేశారు. మేము ఒక సీన్ చేశాము, వాళ్ళు షెడ్యూల్ పూర్తయిందని, మేము మొత్తం సినిమాను ఒకేసారి చిత్రీకరించాల్సి ఉందని చెప్పారు. మోహన్‌లాల్ సార్‌కు కొన్ని డేట్స్ సమస్యలు ఉన్నాయని, అందుకే మేము విరామం తీసుకుని వచ్చే నెలలో తిరిగి వస్తామని చెప్పారు. దర్శకుడికి, మోహన్‌లాల్‌కు సమస్యలు ఉండటంతో మేము చాలా రోజులు షూటింగ్ చేయలేదు. అందుకే ఇలాగే జరగాలేమో అని నేను అనుకున్నాను. అలా నేను సంతోషంగా బొంబాయికి తిరిగి వచ్చాను." "నేను ఒక స్టార్‌ని అని మనసులో అనుకుంటూ ఉండేదాన్ని. కానీ మోహన్‌లాల్ నటించిన 'చక్రం' సినిమా ఆగిపోతుందని నాకు అస్సలు తెలియదు. అది ఆగిపోయిన తర్వాత, నాకు ఆఫర్ చేసిన ఆ 8, 9 సినిమాలన్నీ నేను కోల్పోయాను. ఆ నటుడు, దర్శకుడు కలిసి 8 హిట్లు ఇచ్చారని, ఇప్పుడు వాళ్ళు తమ 9వ సినిమా చేస్తున్నారని అనుకున్నారు. అందుకే, బహుశా ఇది ఈ అమ్మాయి శక్తి వల్లేమో, ఈమెకు ఏదో అపశకునం తగిలిందేమో అన్నారు. అది ఒక పిచ్చి సమయం. చాలా నిరాశ కలిగించిన కాలం. ఈమెకు కనీసం ఒక్క సినిమా అయినా కలిసి రావాలని మా తల్లిదండ్రులు ప్రార్థించడం మొదలుపెట్టారు. నేను ఎదుర్కొంటున్న తిరస్కరణను, నిరాశను వాళ్ళు చూడగలిగారు. ఏడుస్తూ పడుకునేదాన్ని, కానీ ఆశ మాత్రం కోల్పోలేదు." అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె హిందీలో స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.




## 'రాసి పెట్టుకోండి'.. పెద్దిపై రామ్ చరణ్ గూస్‌బంప్స్ స్పీచ్..!

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీ.. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇ?ప్పటికే రిలీజైన ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే ఈ చిత్రంలోని స్పెషల్ సాంగ్‌ను కూడా విడుదల చేశారు. ఈ మూవ రిలీజ్ తేదీ దగ్గర పడడంతో పెద్ది హీరో రామ్ చరణ్ ప్రమోషన్లతో ఫుల్ బిజీ అయిపోయారు. తాజాగా బెంగళూరులో జరిగిన ఈవెంట్‌కు చెర్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది మూవీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డానని రామ్ చరణ్ అన్నారు. ఈ మూవీ కోసం దాదాపు రెండన్నరేళ్ల పాటు ప్రాణం పెట్టి చేశానని చెర్రీ పంచుకున్నారు. అందరం కూడా కలిసికట్టుగా ఈ మూవీ కోసం శ్రమించామని పేర్కొన్నారు. రాసి పెట్టుకోండి.. ఈ సినిమా నా కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్ అవుతుందని రామ్ చరణ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా.. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది.



## థియేటర్లలో నిరాశపరిచిన 'జెట్ లీ'..

**ఇప్పుడు ఓటీటీలో అదృష్టం పరీక్షించుకోనున్న సత్య సినిమా**

ఈ ఏడాది టాలీవుడ్‌లో వేసవి సీజన్ ఆశించిన స్థాయిలో సందడి చేయలేకపోయింది. పెద్ద సినిమాలతో పాటు కొన్ని చిన్న చిత్రాలు కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ, వాటిలో చాలా వరకు బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపించడంలో విఫలమయ్యాయి. మంచి అంచనాల మధ్య విడుదలైన కొన్ని చిత్రాలు కూడా ప్రేక్షకులను పూర్తిగా ఆకట్టుకోలేక నిరాశపరిచాయి. అలాంటి సినిమాల్లో ప్రముఖ కమెడియన్ సత్య హీరోగా నటించిన తొలి చిత్రం 'జెట్ లీ' కూడా ఒకటి.తెలుగు సినీ పరిశ్రమలో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సత్య, హీరోగా ఎంట్రీ ఇస్తుండటంతో ఈ సినిమాపై మొదటి నుంచి మంచి ఆసక్తి నెలకొంది. అంతేకాకుండా సత్యకు కెరీర్‌లో కీలక బ్రేక్ ఇచ్చిన దర్శకుడు రితేష్ రానా ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతో అంచనాలు మరింత పెరిగాయి. కానీ విడుదల తర్వాత సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. కథ, కథనం విషయంలో కొత్తదనం ఉంటుందని భావించిన ప్రేక్షకులకు సినిమా పూర్తి స్థాయిలో కనెక్ట్ కాలేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన వసూళ్లను రాబట్టలేకపోయింది. హీరోగా సత్య నటనకు ప్రశంసలు వచ్చినప్పటికీ, సినిమా మొత్తం పరంగా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం తన అదృష్టాన్ని ఓటీటీ వేదికపై పరీక్షించుకోడానికి సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. మొదట ఈ సినిమాను ఒకే భాషలో విడుదల చేస్తారని వార్తలు వచ్చినా, తాజాగా తెలుగు ప్రేక్షకులతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. థియేటర్లలో అంతగా ప్రభావం చూపించలేకపోయిన అనేక సినిమాలు ఓటీటీలో మంచి ఆదరణ పొందిన ఉదాహరణలు గతంలో ఉన్నాయి. దీంతో ఇప్పుడు 'జెట్ లీ'కి కూడా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో కొత్త జీవితం దొరుకుతుందా? ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందా? అన్న ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి సంగీతాన్ని కాలభైరవ అందించగా, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. ఇప్పుడు థియేటర్లలో మిస్సైన ప్రేక్షకులు ఓటీటీ ద్వారా ఈ సినిమాను ఎంతవరకు ఆదరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,